# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 03, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 22 - మార్చి - 2025





భారత్ లో కాలు మోపుతున్న

## ట్రంప్ రియల్ ఎస్టేట్ కంపెనీ


భారతదేశ వాణిజ్య రియల్ ఎస్టేట్ మార్కెట్ లోకి అడుగుపెట్టిన ట్రంప్ ఆర్గనైజేషన్

పుణెలో ట్రంప్ బ్రాండెడ్ వాణిజ్య రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు

ట్రిబెకా డెవలపర్స్, కుందన్ స్పేసెస్ సహకారంతో ప్రాజెక్టు

ప్రారంభించిన ట్రంప్ ఆర్గనైజేషన్

2లో




## టోల్ చార్జీలు తగ్గించేందుకు చర్యలు: నితిన్ గడ్కరీ

సహేతుకమైన రాయితీని అందించేందుకు రూపొందించిన విధానాన్ని త్వరలోనే ప్రకటిస్తాం

2019-20లో దేశంలో టోల్ ప్లాజాల వద్ద వసూలైన మొత్తం రూ.27 వేల కోట్లు



## ఏపీలో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తాం: బిల్ గేట్స్

- ఏపీ ప్రభుత్వంతో ఒప్పందాలపై బిల్ గేట్స్ హర్షం
- రాష్ట్రంలో ఆరోగ్యం, విద్యా, వ్యవసాయ రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తామని వెల్లడి
- ఢిల్లీలో బిల్ గేట్స్ తో సీఎం చంద్రబాబు భేటీ
- ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్‌తో పలు ఒప్పందాలు

# ఆ వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా

- సీఎం చంద్రబాబు
- నారా దేవాన్ష్ పుట్టినరోజు
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం
- అన్న ప్రసాద కేంద్రంలో ప్రసాదాల వితరణ
- 24 క్లైమోర్స్ పేలినా బతికున్నానంటే వేంకటేశ్వరస్వామి భిక్షతోనేనన్న ముఖ్యమంత్రి



అమరావతి: సీఎం చంద్రబాబు నాయుడు తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు వెంగమాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల నిర్మాణాలను తలపెడుతున్నాం. మాధవ సేవ కోసమే ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పగడ్బందీగా ఖర్చు చేస్తాం. వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం" అని చంద్రబాబు అన్నారు.

వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా... దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలలో అన్నదానం చేయడం ఆనవాయతీగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారన్నారు. ఇప్పటికి విరాళాల ద్వారా రూ.2,200 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటైందని, అన్నదానం ఒక మహత్తర కార్యక్రమమని సీఎం అభివర్ణించారు. ఇది శాశ్వతంగా జరుగుతుందన్నారు. తాను ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించానని, మానవ సేవ మాధవ సేవ రెండూ ఉంటాయని మిగతా..2లో

## మీకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్విస్తూనే ఉంటాను..

- చిరుపై పవన్ ఆసక్తికర పోస్ట్!
- చిరుకు జీవిత సాఫల్య పురస్కారంతో ఘన సత్కారం
- అన్నయ్యకు ఈ అవార్డు రావడంపై సోదరుడు పవన్ కల్యాణ్ హర్షం
- ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందంటూ 'ఎక్స్' వేదికగా పోస్ట్




అమరావతి: మెగాస్టార్ చిరంజీవికి యూకే పార్లమెంటులో బ్రిడ్జ్ ఇండియా సంస్థ జీవిత సాఫల్య పురస్కారంతో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి ఆయన చేసిన సేవలకుగానూ ఈ అరుదైన పురస్కారం దక్కింది. అయితే, చిరుకు ఈ అవార్డు రావడంపై సోదరుడు పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. మిగతా..2లో



## భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా.. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్‌మనీకి మూడు రెట్లు!

- ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా టీమిండియా
- భారత జట్టుకు రూ.58కోట్ల నగదు బహుమతి ప్రకటించిన బీసీసీఐ
- ట్రోఫీ విజేతగా నిలిచిన భారత్‌కు ఐసీసీ నుంచి రూ. 19.50 కోట్లు ప్రైజ్‌మనీ

## భారత్ సుంకాలు తగ్గిస్తుందని భావిస్తున్నా

: డొనాల్డ్ ట్రంప్

అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదన్న భారత్

ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై సుంకాలు..



అమెరికా: అమెరికా వస్తువులపై భారత్ విధించే సుంకాల పై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తాజాగా స్పందించారు. గతంలో ఓ సందర్భంలో ఆయన మాట్లాడుతూ భారత్ పన్నులు తగ్గించేందుకు అంగీకరించిందని.. అదంతా తన ఘనతే అని చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు మాత్రం తమ వస్తువులపై విధించే వాణిజ్య సుంకాలను న్యూ ఢిల్లీ తగ్గిస్తుందని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు బ్రెయిట్‌బార్ట్ న్యూస్‌తో ట్రంప్ మాట్లాడుతూ.. మిగతా..2లో



## ఎవ్వరినీ వదలని పవన్ కల్యాణ్.. ట్వీట్ వైరల్


అమరావతి: ప్రశ్నిస్తానంటూ జనసేన పార్టీ పెట్టారు పవర్ స్టార్ పవన్ కల్యాణ్.. ఆ పార్టీ పెట్టి 11 ఏళ్లు పూర్తి చేసుకుని ఈ మధ్యే 12వ ఆవిర్భావ సభ ఘనంగా నిర్వహించారు.. తనకు ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించిన పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం వేదికగా భారీ బహిరంగ సభ నిర్వహించి.. కీలక అంశాలను ప్రస్తావించారు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పార్టీ పెట్టిన నాటి నుంచి.. ఇవాళ అధికారంలో కీలక భాగస్వామిగా మారిన వరకు జరిగిన ప్రయాణాన్ని నెమరువేసుకున్నారు.. అయితే, ఈ సందర్భంగా శుభాకంక్షలు తెలిపిన వారితో పాటు.. మిగతా..2లో

# ఏడు కొండలు... వెంకటేశ్వరస్వామి సొంతం

- తిరుమలలో సీఎం చంద్రబాబు కీలక సమీక్ష
- భక్తులకు స్వయంగా వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదని వెల్లడి
- గత ఐదేళ్లలో అనేక దారుణాలు జరిగాయని వ్యాఖ్యలు
- తిరుమల నుంచే ప్రక్షాళన ప్రారంభించామని స్పష్టీకరణ



తిరుమల: నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు కుటుంబం ప్రస్తుతం తిరుమలలో ఉన్న సంగతి తెలిసిందే. అన్నప్రసాద కేంద్రంలో మనవడి పేరిట అన్న వితరణ చేసిన




## సునీతా విలియమ్స్‌కు భారతరత్న ఇవ్వాలి.. బెంగాల్ సీఎం డిమాండ్

- అసెంబ్లీలో సునీతా విలియమ్స్‌కు సభ్యులు అభినందనలు
- సునీతా క్షేమంగా భూమ్మీద రావడం పట్ల చాలా సంతోషంగా ఉంది
- బుచ్ విల్మోర్, సునీతా ధైర్యాన్ని మెచ్చుకోవల్సిందే





రానా, విజయ్ దేవరకొండ సహా

## పలువురు నటులపై కేసు

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంపై పోలీసులు సీరియస్

మొత్తం 25 మందిపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు

అరెస్టు భయంతో దేశం వదిలి పారిపోయిన యూట్యూబర్లు



# హైదరాబాదులో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు

## తెలంగాణ సర్కార్‌తో కీలక ఒప్పందం

- సంస్థ ఛైర్మన్ మరియు సీఈఓతో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు ఏర్పాటుపై సంతోషం వ్యక్తం చేసిన సీఎం
- మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసుకై పోటీ పడిన పలు రాష్ట్రాలు



హైదరాబాద్: అమెరికాకు చెందిన మల్టీనేషనల్ సంస్థ మెక్ డొనాల్డ్స్‌కు ప్రస్తుతం తెలంగాణలో 38 అవుట్‌లెట్‌లు ఉన్నాయి. ప్రతి సంవత్సరం మరో మూడు లేదా నాలుగు కొత్త అవుట్‌లెట్‌లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో బుధవారం సంస్థ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. 2 వేల మంది ఉద్యోగులతో ఈ సంస్థ కార్యాలయం హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సదరు సంస్థ ఛైర్మన్, సీఈఓ క్రిస్ కెంప్‌జెన్స్కీతో మిగతా..2లో

- గత ప్రభుత్వ హయాంలో సరైన అభివృద్ధి జరగలేదు
- గత 15 నెలలుగా ఇందిరమ్మ పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోంది
- రాష్ట్రం అప్పుల బాదుడులో ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే 57,626 ఉద్యోగాలను భర్తీ చేశాం

ప్రతి పేదవాడికి అండగా నిలిచే విధంగా

## ప్రభుత్వం పని చేస్తోంది

తెలంగాణలో రేషన్‌కార్డు మీకు ఉందా.. అయితే ఇది మీకోసమే.



ఖమ్మం జిల్లా : ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలోని రామచంద్రాపురం గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మంత్రి పొంగులేటి మిగతా..2లో

## భారత్ లో కాలు మోపుతున్న
# ట్రంప్ రియల్ ఎస్టేట్ కంపెనీ

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రియల్ ఎస్టేట్ సంస్థ భారత్‌లో కాలుమోపుతోంది. తన వ్యాపార కార్యకలాపాలను విస్తరించే క్రమంలో భాగంగా మొదటి ట్రంప్ బ్రాండెడ్ వాణిజ్య రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు భారత్‌లోని పూణెలో అడుగు పెట్టింది. గత కొన్ని దశాబ్దాలలో భారతదేశంలో తన మార్కెట్‌కి ప్రాధాన్యతను పెంచుకోవడానికి ట్రంప్ ఆర్గనైజేషన్ ప్రయత్నిస్తోంది. ట్రంప్ బ్రాండ్‌కి భారతదేశం అతిపెద్ద రియల్ ఎస్టేట్ మార్కెట్‌గా నిలిచింది. ఈ క్రమంలో భారత్‌లోని ట్రిబెకా డెవలపర్స్‌ను భాగస్వామిగా చేసుకుంది. ట్రిబెకా డెవలపర్స్ గతంలో దేశంలోని నాలుగు నగరాల్లో నివాస ప్రాజెక్టులను అభివృద్ధి చేసింది. ఇప్పుడు 289 మిలియన్ డాలర్లకు పైగా అమ్మకాల లక్ష్యంతో కుందన్ స్పేసెస్ రియల్ ఎస్టేట్ కంపెనీతో సహకారంతో పూణెలో ట్రంప్ వరల్డ్ సెంటర్ ప్రాజెక్టును ట్రిబెకా ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు నాలుగేళ్లలో పూర్తవుతుందని ట్రిబెకా డెవలపర్స్ వ్యవస్థాపకుడు కల్పేష్ మెహతా తెలిపారు.

## టోల్ చార్జీలు తగ్గించేందుకు చర్యలు: నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ: జాతీయ రహదారులపై వసూలు చేసే టోల్ చార్జీల్లో వినియోగ దారులపై భారం తగ్గించేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. సహేతుకమైన రాయితీని అందించేందుకు రూపొందించిన విధానాన్ని త్వరలోనే ప్రకటిస్తామని కేంద్ర రోడ్డు రవాణా హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ చెప్పారు. పార్లమెంట్ సమావేశాల్లో సందర్భంగా రాజ్యసభలో అడిగిన పలు ప్రశ్నలకు నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. జాతీయ రహదారిపై ఒకే సెక్షన్‌లో, ఒకే దిశలో 60 కిలోమీటర్ల లోపున టోల్‌ప్లాజా ఏర్పాటు చేయరాదన్న నిబంధనలకు అనుగుణంగానే చార్జీలు వసూలు చేస్తున్నారని చెప్పారు. 2019-20లో దేశంలో టోల్ ప్లాజాల వద్ద వసూలైన మొత్తం రూ.27 వేల కోట్లు కాగా, 2023%-%24 నాటికి ఇది ఏకంగా 35 శాతం పెరిగి రూ.64 వేల కోట్లకు చేరిందని మంత్రి వివరించారు.

## రానా, విజయ్ దేవరకొండ సహా
# పలువురు నటులపై కేసు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం మరింత ముదురుతోంది. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారిపై తెలంగాణ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. ఇప్పటికే పదకొండు మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. తాజాగా మియాపూర్ పోలీసులు మరో 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. ప్రదీప్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండలతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటీనటులు, యూట్యూబర్లు ఉన్నారు. కేసు నమోదైన ప్రముఖులలో ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరులు ఉన్నారు. వీరిలో టేస్టీ తేజ మంగళవారం పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గురువారం యాంకర్ విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. యూట్యూబర్లు హర్ష సాయి, పరేషాన్ భాయ్స్ ఇమ్రాన్ అరెస్టు భయంతో దుబాయ్ కి పారిపోయారని ప్రచారం జరుగుతోంది.

## సునీతా విలియమ్స్‌కు భారతరత్న ఇవ్వాలి..
## బెంగాల్ సీఎం డిమాండ్

ఢిల్లీ: భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు భారతరత్న ఇవ్వాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. ఎక్స్ ట్విట్టర్‌లో ఆమెను భారత కుమార్తెగా మమత అభివర్ణించారు. తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో పరిశోధన కోసం అంకితభావంతో పని చేసిందని సునీతాను ప్రశంసించారు. ఇక అసెంబ్లీలో సునీతా విలియమ్స్‌కు సభ్యులు అభినందనలు తెలిపారు. అసెంబ్లీలో మమత మాట్లాడుతూ.. సునీతా విలియమ్స్.. అంతరిక్షంలో తొమ్మిది నెలల పాటు అంకిత భావంతో పని చేసిందని ప్రశంసించారు. ఆమెను భారతరత్న పురస్కారంతో సత్కరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రెస్క్యూ ఆపరేషన్ బృందాన్ని కూడా ప్రశంసించారు. సునీతా క్షేమంగా భూమ్మీద రావడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. బుచ్ విల్మోర్, సునీతా ధైర్యాన్ని మెచ్చుకోవల్సిందేనన్నారు. తనకు అంతరిక్ష శాస్త్రం అంటే ఆసక్తేనన్నారు. వివిధ సమాచారాల ద్వారా వివరాలు తెలుసుకుంటానని చెప్పారు. సునీతా విలియమ్స్‌తో పాటు బుచ్ విల్మోర్ దాదాపు 286 రోజుల పాటు అంతరిక్షంలో ఉండిపోయారు. వాస్తవానికి వారం రోజుల్లో తిరిగి రావాల్సి ఉండగా.. సాంకేతిక లోపంతో తిరిగి రాలేకపోయారు. బుధవారం సునీతా భూమ్మీద అడుగుపెట్టారు. చాలా ఉల్లాసంగా ఆమె కనిపించారు. అందరికీ హాయ్ చెబుతూ క్షేమంగా భూమ్మీద కాలు పెట్టారు.

## ఏపీలో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తాం: బిల్ గేట్స్

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వంతో ఒప్పందాలపై మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఏపీలో ఆరోగ్యం, విద్యా, వ్యవసాయ రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. కాగా, బుధవారం నాడు దేశ రాజధాని ఢిల్లీలో బిల్ గేట్స్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్‌తో రాష్ట్రానికి సంబంధించి పలు ఒప్పందాలు జరిగాయి.

## భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా..
## ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్‌మనీకి మూడు రెట్లు!

ఢిల్లీ: ఇటీవల ముగిసిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. దాదాపు పుష్కర కాలం తర్వాత మరోసారి టీమిండియా టైటిల్‌ను కైవసం చేసుకుంది. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ట్రోఫీ దక్కించుకోవడం విశేషం. మార్చి 9న న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో భారత జట్టు విజయం సాధించి ముచ్చటగా మూడోసారి ట్రోఫీని గెలుచుకుంది. ఇలా ఐసీసీ మెగా ఈవెంట్‌లో అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్న భారత జట్టుకు తాజాగా బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. టీమిండియాకు రూ. 58 కోట్ల నగదు బహుమతి ప్రకటించింది. ఆటగాళ్లతో పాటు సిబ్బంది, సెలక్షన్ కమిటీకి ఈ నగదు అందజేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీసీసీఐ కీలక ప్రకటన విడుదల చేసింది. "ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో విజయం సాధించిన జట్టుకు రూ. 58 కోట్ల నగదు బహుమతిని ప్రకటించడం ఆనందంగా ఉంది. ఈ క్యాష్ రివార్డు ఆటగాళ్లు, కోచింగ్, సహాయక సిబ్బందితో పాటు పురుషుల సెలక్షన్ కమిటీ సభ్యులకు వర్తిస్తుంది" అని బీసీసీఐ ప్రకటించింది. "కెప్టెన్ రోహిత్ శర్మ నేతృత్వంలో భారత జట్టు టోర్నమెంట్ ఆసాంతం ఆధిపత్యం చెలాయించింది. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ట్రోఫీ దక్కించుకుంది. ఫైనల్‌కు ముందు నాలుగు అద్భుతమైన విజయాలు నమోదు చేసింది. బంగ్లాదేశ్‌పై ఆరు వికెట్ల ఘన విజయంతో టీమిండియా టోర్నీలో తన జైత్రయాత్రను ప్రారంభించింది. ఆ తర్వాత పాకిస్థాన్‌పై ఆరు వికెట్ల తేడాతో అద్భుతమైన విజయాన్ని సాధించింది. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది. ఫైనల్లో న్యూజిలాండ్‌పై అద్భుతమైన విజయంతో టైటిల్‌ను సొంతం చేసుకుంది. వరుసగా రెండు ఐసీసీ టోర్నీలలో విజేతగా నిలిచిన భారత జట్టు ఆటగాళ్ల నిబద్ధతను బోర్డు గుర్తించకుండా ఉండదు. వారి శ్రమకు ఈ నగదు బహుమతిని అందిస్తుంది. ఆటగాళ్లు, కోచింగ్, సహాయక సిబ్బంది,సెలక్షన్ కమిటీ సభ్యులకు నజరానా ప్రకటించడం ఆనందంగా ఉంది. దీనికి వారంత అర్హులే" అని బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవజిత్ సైకియా అన్నారు. కాగా, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన టీమిండియాకు ఐసీసీ నుంచి రూ. 19.50 కోట్లు ప్రైజ్‌మనీగా దక్కిన విషయం తెలిసిందే. రన్నరప్‌గా నిలిచిన కివీస్‌కు రూ. 9.70 కోట్ల వరకు దక్కాయి.

# భారత్ సుంకాలు తగ్గిస్తుందని భావిస్తున్నా

మొదటి పేజి తరువాయి

'నాకు భారత్‌తో మంచి సంబంధం ఉంది. కానీ ఏకైక సమస్య ఏంటంటే.. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. భారత్ టారిఫ్‌లను గణనీయంగా తగ్గించే అవకాశం ఉన్నట్లు నేను నమ్ముతున్నాను. కానీ, ఏప్రిల్ 2 నుంచి వారెంత విధిస్తే.. మేమూ అంతే వసూలు చేస్తాం' అని ట్రంప్ అన్నారు.

అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదన్న భారత్

కాగా, అమెరికా ఉత్పత్తులపై సుంకాల తగ్గింపునకు ఆ దేశానికి భారత్ ఎలాంటి హామీ ఇవ్వలేదని కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ బార్త్వాల్ పార్లమెంటరీ ప్యానెల్‌కు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. 'టారిఫ్‌లను తగ్గించడానికి భారత్ అంగీకరించింది' అంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై ఆయన పార్లమెంటరీ కమిటీకి వివరణ ఇచ్చారు. ఈ విషయంపై ఇరు దేశాల మధ్య ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, ఆ దేశానికి ఎలాంటి హామీ ఇవ్వలేదని, ఎలాంటి ఒప్పందం జరగలేదని ఆయన తెలిపారు.

ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై సుంకాలు..

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. వాణిజ్య యుద్ధానికి తెరలేపిన విషయం తెలిసిందే. భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తున్నారు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే ప్రకటించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ట్రంప్ ప్రసంగించారు. కొన్ని దేశాలు దశాబ్దాల పాటూ అమెరికాపై టారిఫ్‌లు విధుస్తున్నట్లు ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. యూరోపియన్ యూనియన్, చైనా, బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఇది చాలా అన్యాయమన్నారు. భారత్ తమపై 100 శాతం కంటే ఎక్కువ టారిఫ్‌లు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. 'భారత్ మాపై 100 శాతం కంటే ఎక్కువ సుంకాలను వసూలు చేస్తోంది. మా ఉత్పత్తులపై చైనా సగటు సుంకం మనం వసూలు చేసే దానికంటే రెండింతలు ఎక్కువ. ఇక దక్షిణ కొరియా సగటు సుంకం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు మనకు సమయం వచ్చింది. ఏప్రిల్ 2 నుంచి ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు ఉంటాయి. ఆయా దేశాలు మన ఉత్పత్తులపై ఎంత టారిఫ్‌లు విధిస్తే మనమూ తిరిగి అంతే వసూలు చేస్తాం' అని ట్రంప్ స్పష్టం చేశారు.

# ఆ వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా

మొదటి పేజి తరువాయి



తాను ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించానని, మానవ సేవ మాధవ సేవ రెండూ ఉంటాయని ప్రాణదానం తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించి కిందకు వస్తున్న సమయంలోనే తనపై 24 క్లైమోర్‌మైన్స్ పేల్చారని తెలిపారు. అన్ని క్లైమోర్స్ పేల్చినా తాను ప్రాణాలతో ఉన్నానంటే దానికి కారణం సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టడమేనని అన్నారు. ఎవరైనా సరే... 24 క్లైమోర్ మైన్స్ పేలితే ప్రాణాలతో తప్పించుకోలేరని, తాను కేవలం వేంకటేశ్వరస్వామి మహిమ వల్లే బతికానని చెప్పుకొచ్చారు.

## ఏడు కొండలు... వెంకటేశ్వరస్వామి సొంతం

మొదటి పేజి తరువాయి



అన్నప్రసాద కేంద్రంలో మనవడి పేరిట అన్న వితరణ చేసిన అనంతరం చంద్రబాబు స్థానిక పద్మావతి అతిథి గృహంలో కీలక సమీక్ష చేపట్టారు. తిరుమల అభివృద్ధిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతర అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తిరుమలకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారని, అన్నదానానికి చాలామంది విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. భక్తులకు అన్నప్రసాదాలు స్వయంగా వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలని సూచించారు. ఏడు కొండలు వెంకటేశ్వరస్వామి సొంతం అని స్పష్టం చేశారు. ఏడు కొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగరాదని అన్నారు. గడచిన ఐదేళ్లలో చాలా దారుణాలు జరిగాయని, తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని ఎన్నికల వేళ చెప్పానని... అధికారంలోకి వచ్చాక ఆ మేరకు చర్యలు తీసుకున్నానని వివరించారు. అప్పట్లో ఏడు కొండలను ఆనుకుని ముంతాజ్ హోటల్ కు అనుమతి ఇచ్చారని, ఆ హోటల్ కు 20 ఎకరాలు కేటాయించారని చంద్రబాబు విమర్శించారు. దీనిపై తాము చర్యలు తీసుకున్నామని, మరో 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు భూ కేటాయింపులను కూడా రద్దు చేశామని తెలిపారు. ఏడు కొండలను ఆనుకుని వాణిజ్యపరమైన అంశాలకు అనుమతించేది లేదని ఉద్ఘాటించారు. వ్యక్తిగత ప్రయోజనాలకు చోటులేదని స్పష్టంగా చెప్పామని అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆస్తులన్నీ కాపడడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. తిరుమల ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలని స్పష్టం చేశారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించడానికి ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఆయా రాష్ట్రాల సీఎంలు కూడా ముందుకొస్తే త్వరితగతిన ఆలయ నిర్మాణాలు చేపడతామని చెప్పారు. అంతేగాకుండా, ప్రపంచవ్యాప్తంగా హిందువులు ఎక్కువగా ఉన్న చోట ఆలయాలు నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ఇక అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవ సేవ పేరుతో కొత్త కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు.

## ప్రతి పేదవాడికి అండగా నిలిచే విధంగా
# ప్రభుత్వం పని చేస్తోంది

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో సరైన అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. అయితే, గత 15 నెలలుగా ఇందిరమ్మ పాలనలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని తెలిపారు. ప్రతి పేదవాడికి అండగా నిలిచే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రం అప్పుల బాదుడులో ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే 57,626 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో 10 లక్షల రూపాయల వరకూ ఉచిత వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తామని వెల్లడించారు. దేశ చరిత్రలోనే తొలిసారి సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్ అందించిన ప్రభుత్వం తమదేనని తెలిపారు.

యువత కోసం ఉపాధి కార్యక్రమాలు

నిరుద్యోగుల ఉపాధి కోసం 'రాజీవ్ యువ వికాస్' కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగాయని, వాటిని సరిచేస్తూ అప్పులను తీర్చుతున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అలాగే, మళ్లీ అధికారంలోకి వస్తామంటూ కలలు కంటున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మండిపడ్డారు. రామచంద్రాపురం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ఇంకా మిగిలిన అర్హులందరికీ ఇళ్ల మంజూరుకు సంబంధించి అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఫారెస్ట్ , ప్రైవేట్ భూముల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మాజీ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టుపై అలసత్వం వహించిందని విమర్శించిన పొంగులేటి, ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువులు నిండుగా ఉండేలా నీటి సరఫరా నిరంతరంగా ఉంటుందని, రైతులకు సాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనించి, భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఇందిరమ్మ ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాలని మంత్రి పొంగులేటి ప్రజలను కోరారు.

## మీకు తమ్ముడిగా పుట్టినందుకు
# ఎప్పుడూ గర్విస్తూనే ఉంటాను..

మొదటి పేజి తరువాయి

ఈ అవార్డు రావడంపై సోదరుడు పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం అన్నయ్య చిరంజీవి కీర్తిని మరింత పెంచిందంటూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పవన్ ఓ పోస్ట్ పెట్టారు. "సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ కానిస్టేబుల్ కొడుకుగా జీవితం మొదలుపెట్టి... స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో చిత్ర రంగంలో మెగాస్టార్ గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. నటనకు పర్యాయపదంగా నిలిచారు. తన నటనతో ఉత్తమ నటుడిగా 9 ఫిలింఫేర్ అవార్డులు, 3 నంది అవార్డులు అందుకున్నారు. ఆయన తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్విస్తూనే ఉంటాను. నేను ఆయనను ఒక అన్నయ్యగా కంటే ఒక తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయంలో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో అన్నయ్య చిరంజీవి. తన సేవా భావంతో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించడం ద్వారా ఆపదలో ఉన్నవారికి రక్తదానం, నేత్రదానం అందిస్తున్నారు. నన్నే కాకుండా కోట్లాదిమంది అభిమానులను సమాజ సేవకులుగా మార్చిన స్ఫూర్తి ప్రదాత మా అన్నయ్య. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటుగా ఎంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహాయ సహకారాలు అందిస్తున్నారు. టాలెంట్ ఉన్న ఎవరైనా సరే ఏ రంగంలో అయినా సరే రాణించవచ్చు అనేందుకు ఉదాహరణగా నిలిచారు అన్నయ్య చిరంజీవి. ఆయన సమాజానికి అందించిన సేవలకు గాను ఇటీవలే భారత ప్రభుత్వం రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ పురస్కారాన్ని గౌ.ఎం రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్మూ చేతుల మీదుగా అందుకున్నారు. పద్మవిభూషణ్ డా. మెగాస్టార్ చిరంజీవి గారికి, ఈనెల 19న జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని పురస్కారాలు అందుకుని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటున్నాను. ఈ పురస్కార కార్యక్రమానికి హోస్ట్ గా వ్యవహరిస్తున్న స్టాక్ పోర్ట్ ఎంపీ శ్రీ నవేందు మిశ్రా గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను." అని పవన్ తన పోస్టులో రాసుకొచ్చారు.

# హైదరాబాదులో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు

మొదటి పేజి తరువాయి

పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ కార్యాలయ ఏర్పాటుకు సంబంధించి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టుబడుల ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే ఏర్పాటు చేయాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో సంస్థ తెలంగాణను తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని సీఎం అన్నారు. ప్రభుత్వం తరపున సంస్థకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## లండన్‌లో జీవిత సాఫల్య పురస్కారం
# అందుకున్న చిరంజీవి..

ఢిల్లీ: మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో మరో అత్యున్నత పురస్కారం చేరింది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చిరు చేసిన సేవలకుగానూ యూకే పార్లమెంటులో బ్రిడ్జ్ ఇండియా సంస్థ, కల్చరల్ లీడర్షిప్ ద్వారా 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు' ప్రదానం చేసింది. బ్రిటన్ కి చెందిన అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో పురస్కార ప్రదానోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. మెగాస్టార్ పురస్కారం అందుకున్న ఫొటోలు, వీడియో ప్రస్తుతం సోషల్ మీడియా సోషల్ మీడియా వైరల్ అవుతున్నాయి. వీటిపై మెగా అభిమానులు తమదైనశైలిలో స్పందిస్తున్నారు. ఇక గతేడాది ఏఎన్ఆర్ జాతీయ పురస్కారం, పద్మవిభూషణ్ అవార్డులను చిరు అందుకున్న సంగతి తెలిసిందే. అలాగే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, ఐఫా-అవుట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా గౌరవం కూడా చిరంజీవికి దక్కింది.

## నాన్న డ్రమ్ములో ఉన్నాడంటూ పక్కింటి వాళ్లకు చెప్పిన చిన్నారి..
## మీరట్ హత్యోదంతంలో బయటపడ్డ మరో కీలక విషయం

### తండ్రి హత్యను చూసి ఉంటుందని అనుమానిస్తున్న పోలీసులు
### హత్య విషయం బయటపడుతుందని కూతురును వేరే చోటికి పంపించిన తల్లి

ఢిల్లీ: ఆరేళ్ల చిన్నారి తండ్రి హత్యను కళ్లారా చూసింది.. తన తల్లి మరో వ్యక్తితో కలిసి తండ్రిని ప్లాస్టిక్ డ్రమ్ములో దాచడం గమనించింది. అయితే, అది దాచడం కాదని, నాన్నను చంపేశారని ఆ చిన్నారికి తెలియదు. మీ నాన్న ఏరమ్మా అని అడిగిన చుట్టుపక్కల వాళ్లకు 'డ్రమ్ములో ఉన్నాడు' అంటూ చెప్పింది. ఆ మాటల వెనకున్న విషాదం తెలియక చిన్నపిల్ల ఏదో చెబుతోందని వారంతా అనుకున్నారు. కానీ నిజంగానే పాప తండ్రి నిర్జీవంగా మారి డ్రమ్ములో సమాధి అయ్యాడని వారు ఊహించలేకపోయారు. ఉత్తరప్రదేశ్ లోని మీరట్ లో సంచలనం సృష్టించిన మర్చంట్ నేవీ ఆఫీసర్ సౌరభ్ హత్యలో తాజాగా వెలుగులోకి వచ్చిన సంచలన విషయమిది. చిన్నారి కూతురు పుట్టిన రోజు కోసం లండన్ నుంచి వచ్చిన ఆ తండ్రిని అదే చిన్నారి ముందే దారుణంగా హతమార్చిందా తల్లి.. ఆపై ప్రియుడితో కలిసి భర్త శరీరాన్ని ముక్కలు చేసి ప్లాస్టిక్ డ్రమ్ములో సిమెంట్ తో సమాధి చేసింది. కొడుకు కనిపించడం లేదంటూ సౌరభ్ తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో హత్య విషయం బయటపడింది. సౌరభ్ భార్య ముస్తాన్ రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ దారుణంపై సౌరభ్ తల్లి రేణుదేవి మీడియాతో మాట్లాడుతూ.. ప్రేమించి పెళ్లి చేసుకున్న తన కొడుకును ముస్తాన్ తమకు దూరం చేసినా భరించామని, ఇప్పుడు ఏకంగా ఈ లోకంలోనే లేకుండా చేసిందని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ దారుణాన్ని తన మనవరాలు కూడా చూసి ఉంటుందని, తండ్రి డ్రమ్ములో ఉన్నాడని అంటుండేదని చుట్టుపక్కల వాళ్లు చెప్పారన్నారు. సౌరభ్ ను దారుణంగా చంపేసిన ముస్తాన్, సాహిల్ లతో పాటు ఆమె కుటుంబాన్ని కూడా ఉరితీయాలని రేణుదేవి డిమాండ్ చేస్తున్నారు. కాగా, ముస్తాన్ తల్లిదండ్రులు కూడా ఈ దారుణానికి పాల్పడిన తమ కూతురుపై మండిపడుతున్నారు. అల్లుడిని చంపేసిన తమ కూతురుకు భూమ్మీద బతికే అర్హత లేదని, ఆమెకు ఉరిశిక్ష విధించాలని కోరుతున్నారు.

# ఎవ్వరినీ వదలని పవన్ కల్యాణ్.. ట్వీట్ వైరల్

మొదటి పేజి తరువాయి

అయితే, ఈ సందర్భంగా శుభాకంక్షలు తెలిపిన వారితో పాటు.. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదులు తెలుపుతూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు పెట్టారు.. సీఎం చంద్రబాబు మొదలు కొని.. జనసేన కార్యకర్తల వరకు ఎవరినీ వదలకుండా ప్రత్యేక ధన్యవాదులు తెలిపిన పవన్ కల్యాణ్ ట్వీట్లు కాస్తా ఇప్పుడు వైరల్‌గా మారిపోయాయి.

'జనసేన పార్టీ 11 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకుని, 12వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరికి, ఎన్డీఏ పక్ష నాయకులకు, ఇతర నాయకులు, చిత్ర పరిశ్రమ మిత్రులు, శ్రేయోభిలాషులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జనసేన పార్టీ రానున్న రోజుల్లో మరింత బలమైన పార్టీగా నిర్మాణం చేయడంతో పాటుగా, సామాన్యుల గొంతుకగా, రాష్ట్ర ప్రయోజనాలు, జాతీయ ఐక్యత లక్ష్యంగా మరింత బాధ్యతగా పనిచేసే దిశగా జనసేన పార్టీ అడుగులు వేయనుంది' అంటూ తొలి ట్వీట్ చేశారు పవన్ కల్యాణ్..

ఇక, 'జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురం చిత్రాడలో నిర్వహించిన జయకేతనం బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క జనసేన పార్టీ నాయకులకు, జన సైనికులకు, వీరమహిళలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. జనసేన పార్టీ 11 సంవత్సరాల ప్రస్థానం పూర్తి చేసుకుని 12 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడంలో అనేకమంది వేదిక మీద లేకపోయినా సరే ఎంతో కష్టపడ్డారు, సభ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ముందుగా ఈ వేడుకను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకునేందుకు, అన్ని విధాలుగా సహకరించి, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేసిన పోలీస్ శాఖకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి ఒక్క పోలీస్ అధికారికి,




బందోబస్తులో కీలక పాత్ర పోషించిన నా కానిస్టేబుల్ సోదరులకు కృతజ్ఞతలు. అలాగే సహకరించిన జిల్లా అధికార యంత్రాంగానికి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్‌కి పార్టీ తరఫున ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అవసరమైన వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, జయకేతనం సభ విజయవంతం అయ్యేందుకు క్షేత్రస్థాయిలో పనిచేసిన మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ, పార్టీ సీనియర్ నాయకులు హరిప్రసాద్ గారికి, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కి, పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, శాసన సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, వివిధ జిల్లాల నాయకులకు, నా హృదయపూర్వక ధన్యవాదాలు' తెలుపుతూ మరో ట్వీట్ చేశారు..

ఆ ట్వీట్‌కు కొనసాగిస్తూ..

'అలాగే కార్యక్రమం ఏర్పాట్లను పూర్తిస్థాయిలో పరిశీలించి, సభాస్థలం ఎంపిక నుంచి, సభ పూర్తయ్య వరకు అడుగడుగునా అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ, ఏ విధమైన అసౌకర్యం జరగకుండా నిర్వహించిన జనసేన పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ శివ శ్రీనివాస్‌రావు, వారి కమిటీ సభ్యులకు నా ధన్యవాదాలు. సభకు హాజరైన జనసేన శ్రేణులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు బృందాన్ని సిద్ధం చేసి, వైద్య సేవలు అందించిన డాక్టర్ సెల్ బృందానికి, సభ ప్రాంగణంలో సేవలు అందించిన వాలంటీర్ సోదరులకు ధన్యవాదాలు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా వీక్షించేందుకు, కార్యక్రమ సారాంశాన్ని చేరవేసేందుకు అన్ని విధాలుగా సహకరించిన మీడియా మిత్రులకు, పాత్రికేయులకు, లైవ్ కవరేజ్ అందించిన సిబ్బందికి ధన్యవాదాలు. జనసేన పార్టీ 11 ఏళ్ల ప్రయాణాన్ని వివరిస్తూ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను, వివరిస్తూ వివిధ డాక్యుమెంటరీలో రూపొందించి వాటిని ప్రజలకు తెలిసేలా ప్రదర్శించిన జనసేన పార్టీ సోషల్ మీడియా విభాగం JSPShatagniTeamకి ధన్యవాదాలు. వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమ ప్రదర్శనలు నిర్వహించి జనసేన పార్టీ సంస్కృతులను కాపాడే విధానం తెలియజేసేందుకు కృషి చేసిన సాంస్కృతిక విభాగం కమిటీకి, హరీష్ పాయి, కళాకారులను మనస్ఫూర్తిగా అభినందిస్తునలు తెలియజేస్తున్నాను.'.. ఇక, 'తీవ్రమైన ఎండ ఉన్నప్పటికీ, కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి డిహైడ్రేషన్ అవ్వకుండా వారికి దారి పొడవునా ఫుడ్ స్టాల్స్ ఏర్పాటుచేసి పండ్లు, మజ్జిగ, నీరు, ఆహారం అందించిన ఫుడ్ కమిటీ విభాగానికి, స్టేజ్ డెకరేషన్, లైటింగ్, సౌండింగ్ బృందానికి, ప్రతీ ఒక్క కార్మికుడికి, కార్యక్రమం అనంతరం ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసి, స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న ప్రతీ ఒక్కరినీ అభినందిస్తున్నాను. సభకు స్థలాన్ని అందించిన దాతలకు, సభా వేదిక వద్ద పారిశుధ్య సేవలు అందించిన పారిశుధ్య సిబ్బందికి, వారిని సత్కరించిన ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబుకి ధన్యవాదాలు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహాయ, సహకారాలు అందించిన జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బందికి, నా వ్యక్తిగత భద్రత సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో జనసేన పార్టీ బలోపేతం కోసం నూతన ఉత్సాహంతో, ప్రజల పక్షాన నిలబడి పనిచేయాల్సిందిగా జనసేన శ్రేణులకు పిలుపునిస్తున్నాను.'అంటూ జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ పవన్ కల్యాణ్ తన ట్వీట్లలో పేర్కొన్నారు..

## బీసీ రిజర్వేషన్ పెంపు పై హర్షం
## కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈతాప రాములు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మరియు మత్స్యగిరిగుట్ట దేవస్థాన డైరెక్టర్ ఈతాప రాములు మీడియాతో మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ పెంపు పై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చారిత్రత్మక నిర్ణయాలు తీసుకుంటుందని వారన్నారు.

## హనుమాన్ స్వాములకు మధ్యాహ్న బీక్ష ఏర్పాటు చేసిన-అవారీ గంగారం



బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని పడమటి హనుమాన్ మందిరం లో హనుమాన్ స్వాములకు బీక్షా కార్యక్రమం ఏర్పాటు చేసిన గ్రామ పెద్దలు ఆవారి గంగారం.గురుస్వామి వడ్ల హన్మాండ్లు మాట్లాడుతూ హనుమాన్ మాల ధరించే వారు ఎంతో నిష్టతో ఉంటారు. మాలలో ఉన్న స్వాములు ఉదయాన్నే తెల్లవారకముందు లేచి స్నానాలు చేసి ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఆవారి గంగారం గారు ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బీక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లపుడూ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో చూడాలని స్వాములు ఆ భగవంతున్ని కొర్యారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నైవేద్యం సమర్పించి స్వాములు బిక్ష కార్యక్రమం మొదలు పెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆవారి ప్రవీణ్,వడ్ల ప్రకాష్,కొర్రీ కృష్ణ, కొట్టం విఠల్, స్వాములు పాల్గొన్నారు.

# జోహార్ రవన్న జోహార్ రవన్న



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : సంగెం మండలం ఉన్నంత వరకు మండల ప్రజలు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరువరు రవన్న కాంగ్రెస్ పార్టీలో మీరు లోటు ఎవరు తీర్చలేరన్నది జగమెరిగిన సత్యం చిన్న చిన్న టాక్టర్ కో ఆటోకో ఆశ చుపితే కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ మరి పార్టీకి వెన్ను పోటు పొడిచే వెదవలు ఉన్న ఈ రోజుల్లో గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలొ లేనప్పుడు వేరే పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు పదవులు ఆశ చూపిన ప్రలోబాలకు లొంగకుండా సంగెం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా వారికీ ఏ కష్టం వచ్చిన ముందుండి పార్టీని కాపాడుకుంటూ వచ్చాడు ఈ రోజు పరకాల నియోజకవర్గం సంగెం మండలంలో కాంగ్రెస్ పార్టీ బ్రతికి ఉంది అంటే రవన్న చేసిన కృషి పట్టుదల అని చెప్పడానికి గర్వపడుతున్నాను కొండా దంపతులకు ఇష్టమైన నాయకుడిగా స్వర్గీయ ముఖ్యమంత్రి డా "వై యస్ రాజశేఖర్ రెడ్డికీ నమ్మిన వ్యక్తిగా గుర్తింపు పొందిన రవన్న లేరు అన్న విషయం యావత్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిర్ణించుకోలేని విషయం గత 24 సంవత్సరంలక్రితం మా గాడేపల్లి గ్రామం విషయం వస్తే సంగెం మండలంలో జడ్పీటీసీ ఎన్నికలు జరుతున్నవి కొండా మురళిదర్ రావు గారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు అప్పటి వరకు మా గ్రామంలో టీడీపీ 90%వరకు ఉంది అప్పుడు రవన్న మా గ్రామానికి వచ్చే సరికి ఒక్కరూ కూడా కాంగ్రెస్ పార్టీలో లేరు టీడీపీ పార్టీ నాయకులు మా పైన వ్యక్తి గతంగా కక్ష గట్టి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నప్పుడు మా దగ్గరకు వచ్చి మాకు ధైర్యం చెప్పి నన్ను నల్లతిగాల మధు గాలి దయాకర్ బండి సురేష్ లను కొండా మురళిదర్ రావు గారి వద్దకు తీసుకెళ్లి మాకు ధైర్యం చెప్పి రాజకీయంలో ఎలా ఉండాలి ఎవరితో ఎలా మాట్లాడాలి అని మాకు ఆ చిన్న వయసులో మాకు రాజకీయ ఓనమాలు నేర్పిన నాయకుడు రవన్న మాకు మా ఊరిలో అప్పుడు 65 ఓట్లు వచ్చాయి వస్తే మమ్మల్ని పిలిచి మెచ్చుకున్నారు అసలే పార్టీ లేని దగ్గర ఓట్లు వేయించారు అని మాలో ఒక కొత్త ఉత్సహం నింపారు తరువాత నన్ను రాజకీయలో కొద్దీ రోజులకే గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షున్ని చేసాడు మరి కొద్దీ రోజులకే 2006 వరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని చేసారు 2006 లో ఏకంగా ఎంపీటీసీ గా నిలబెట్టి పోటీ చేయించి గెలిస్తే వైస్ ఎంపీపీ చేస్తా అని మాటకూడా ఇచ్చారు కానీ ఆ ఎన్నికల్లో నేను కొన్ని ఓట్ల తేడాతో ఓడిపోవడం నాకు బాధ అనిపించి గ్రామ అధ్యక్ష పదవికి రాజీనామా చేశాను మళ్ళీ నన్ను పిలిచి మండలం లో పదవి ఇచ్చి ధైర్యం చెప్పి ఇప్పటి వరకు తీసుకు వచ్చాడు మాకు రావన్నకు ఉన్న సంబంధలు నేను 24 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీ కోసం క్రమశిక్షణ కార్యకర్తగా నిబద్ధత కలిగిన నీకాసైనా పార్టీ కోసం పని చేసే కారుడుగట్టిన కార్యకర్తగా రవన్న అడుగు జడలో నడుస్తూన్న గత 30 సంవత్సరాలు సుదీర్గంగా మండల అధ్యక్షులుగా పార్టీకి సేవలు అందించిన రావన్నను కాంగ్రెస్ పార్టీ మరువదు.

# ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్) : స్టేషన్ ఘన్ పూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు. లంచం తీసుకుంటూ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ ఏసీబీ అధికారులకు చిక్కినట్లు తెలిసింది. ఇంటి రిజిస్ట్రేషన్ కోసం రూ. 20వేలు తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెండ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలుస్తోంది. ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సబ్ రిజిస్ట్రార్ 6 నెలల ముందే జనగామ నుంచి స్టేషన్ ఘన్ పూర్ కు బదిలీపై వచ్చారు. అధికారులు విచారణ జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే నాగరాజు నూతన మామిడి పండ్ల మార్కెట్కు శంకుస్థాపన



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదేల రామారావు (శుభోదయం న్యూస్): వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముసలమ్మ కుంట ప్రాంతంలో నూతన ఏర్పాటు చేసిన మామిడిపండ్ల మార్కెట్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ప్రారంభించారుఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్, డిడి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, జిల్లా హార్టికల్చర్ అధికారి సంగీత లక్ష్మీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్స్ మార్కెట్ వర్తక సంఘ సభ్యులు పాల్గొన్నారుమా పండ్ల మార్కెట్ కు గత 25 సంవత్సరాల నుండి మామిడి కాయలు అమ్మటకు సరైన భూమి లేక చాలా ఇబ్బంది పడవలసి వచ్చింది కానీ ఇప్పుడు మా కష్టాలను గుర్తించి మాకు ప్రతేక మ్యాంగో మార్కెట్ ఏర్పాటుకు సహకరించిన మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే నాగరాజుకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది జిల్లాకలెక్టర్ మార్కెట్ ఉన్నత అధికారులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫ్రూట్స్ మార్కెట్ వర్తక సంఘ సభ్యులు వరంగల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడిదెల కట్టస్వామి యాదవ్ పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి భరోసాగా నిలిచిన శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన కుదురుపాక ముత్తమ్మ (70) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి దశదీశ కర్మలకు వారి కుటుంబానికి సహకారంగా శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతున ఈశ్వర్ చంద్ శర్మ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతులకంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం ఐదు కేజీల నూనె క్యాన్ వారి కుటుంబానికి సాకారంగా అందించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్, ట్రస్ట్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం చిరంజీవి, ట్రస్ట్ మండల ఉపాధ్యక్షులు దిద్ది నరేష్, ట్రస్ట్ సభ్యులు గౌరీ శంకర్, మైప సన్నీ, తడికల. స్వామినాథ్, తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖని పట్టణంలో బేకరీలు, స్వీట్స్ షాపుల్లో..... తనిఖీలు నిర్వహించిన పారిశుద్ధ్య విభాగం అధికారులు



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు శుక్రవారం నగరంలోని బేకరీలు, స్వీట్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. నాణ్యతా లోపంతో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్న ఒక బేకరీ, మరొక స్వీట్ షాపు నుండి రూ 20,000/- జరిమానాగా



వసూలు చేశారు. అలాగే మరో బేకరీ నుంచి నిషేధిత ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయి%శీ%చినా , నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ముందడుగు వేయాలి బీఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ఉద్యోగాలపై పూర్తిగా ఆధారపడకుండా ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి అవకాశాలను అన్వేషించి ముందడుగు వేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని హాస్టల్ రోడ్డులో సారా పుణ్యమా భాస్కర్ గౌడ్ ఏర్పాటు చేసిన న్యాచురల్ డ్రాప్స్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూసే బదులు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని అన్నారు. చిన్న స్థాయి వ్యాపారాలను పరిశ్రమలు ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, బండాల భాస్కర్, చంద్రారెడ్డి, జయపాల్ రెడ్డి, సారా మహేష్ గౌడ్, శేఖర్ గౌడ్, లడ్డూ, సాయి యాదవ్, వెంకటేష్ యాదవ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): తెలంగాణ ఉద్యమకారుడు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు తెలంగాణ తొలి హార్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ కి అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చే బడుగు బలహీన వర్గాల నాయకుడు ఈటల రాజేందర్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి చేపట్టాలని కోరారు బీసీ బిడ్డ అయినటువంటి ముదిరాజ్ బిడ్డకు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి రావాలని కోరుతూ అదేవిధంగా బిజెపి కేంద్ర నాయకులు రాష్ట్ర నాయకులు ముదిరాజ్ సామాజిక వర్గానికి పెద్దపీట వేసి అధ్యక్ష పదవి ఇచ్చినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో అడుగు బలహీన వర్గాలందరూ భారతీయ జనతా పార్టీని ఆశీర్వదిస్తారని కోరుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న ఈటల రాజేందర్ అన్నగారికి మరొక్కసారి వారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను.

## లక్ష రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన సన్నీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసి నీ సన్నీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుంచి మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కులను చర్చి ప్రతినిధులకు అందజేసిన జిఎంఆర్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ చర్చిలకు క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఐదు లక్షల రూపాయల విలువైన చెక్కులను చర్చి ప్రతినిధులకు అందజేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అనివార్య కారణాల



మూలంగా చెక్కుల పంపిణీ ఆలస్యం అయిందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రంగారావు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, చర్చిల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీకి సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి వెళ్లిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో కలిసి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, రామగుండం నియోజకవర్గ సమస్యలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి తో చర్చించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి కార్మికుల సమస్యలు, మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులు, రామగుండం పారిశ్రామికాభివృద్ధి, పట్టణ ప్రగతి, రోడ్లు, డ్రైనేజీ, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య సేవల విస్తరణ వంటి ముఖ్య అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించాలని నిర్ణయించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అసెంబ్లీలో చర్చలు జరపడం, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో సంబంధిత మంత్రులు ఎమ్మెల్యేలు తదితరులు ఉన్నారు.

# రాములోరికి గోటి తలంబ్రాలు
## ఒడ్లు ఒలిచిన శ్రీ సీతారామ సేవా సమితి మహిళలు
## శనివారం భద్రాచలం సీతారామాలయం లో అప్పగింత



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) పెళ్ళిళ్లలో వాడే తలంబ్రాల కోసం సాధారణంగా మామూలు బియ్యాన్ని ఎవరైనా వాడతారు అదే సీతారాముల కళ్యాణమైతే ఆ తలంబ్రాలకు విశిష్టత, సాంప్రదాయపు సొబగులు అద్దాలి కదా అందుకే సాక్షాత్తూ కృతయుగంలో సీతారాముల వారి కళ్యాణం కోసం తలంబ్రాలు ఎలా సిద్ధం చేశారో ఇంచుమించు అదే భక్తిభావనతో, అకుంఠిత దీక్షతో తలంబ్రాలు తయారు చేసి భద్రాచలంలోని శ్రీరాముల వారి ఆలయానికి భక్తులు పంపించడం గత కొన్ని శతాబ్దాలుగా ఓ ఉద్యమంలా నిర్వహిస్తున్నారు భక్తులు. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని శ్రీ సీతారామ సేవా సమితి నుంచి కూడా ప్రతి ఏడాది పెద్ద ఎత్తున తలంబ్రాలు తయారుచేసి పంపిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఒక మహా క్రతువులా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 6న శ్రీరామ నవమిని ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ కళ్యాణోత్సవాలకు సాంప్రదాయబద్ధంగా శ్రీ సీతారామ సేవా సమితి మహిళలు గోటితో ఒలిచిన తలంబ్రాలను పంపించి రామభక్తులు తమ భక్తిని చాటుకుంటున్నారు. అందుకోసం ఇప్పటి నుంచే గోటితో కోటి తలంబ్రాలను ఒలిచే కార్యక్రమాలకు శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీపీసీలో శ్రీకారం చుట్టారు. తలంబ్రాలు చేయడంలో ప్రత్యేకతతలంబ్రాలు తయారు చేయడమంటే ఒడ్లు తెచ్చి రైస్‌మిల్లులో వేసి బియ్యం వేరు చేయడం కాదు సుమా. ఇలా చేస్తే ఇక భక్తులకు కలిగే మహాభాగ్యం ఏముంటుంది. అందుకే కృతయుగంలో ఏ విధంగా ఒడ్లను గోటితో వలిచి బియ్యాన్ని వేరు చేస్తారో సరిగ్గా అలాగే గోటితో వలవాలి. అన్నీ ఒకే చోట నుంచి కాకుండా ఈ మహద్భాగ్యంలో వీలయిన ఎక్కువ ప్రాంతాల నుంచి తయారుచేసేలా చూసుకుంటారు. అందులో భాగంగానే భద్రాద్రి రామయ్య కళ్యాణానికి గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ శ్రీ సీతారామ సేవా సమితి రామభక్తులు తమ వంతు ఉడతా భక్తిగా కోటి తలంబ్రాలను గోటితో వలిచి సిద్ధం చేస్తున్నారు.వడ్లు తెప్పిస్తున్న భూపాలపల్లి తిరుపతి, తిరుపతమ్మభద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణం కోసం తలంబ్రాల వడ్లు భూపాలపల్లికి చెందిన రామదాసు తిరుపతి- తిరుపతమ్మ దంపతులు స్వహస్తాలతో పండించి, ఆ వడ్లను భద్రాచలం శ్రీరాములోరి సన్నిధిలో పూజ చేసిన అనంతరం ఎన్టీపీసీ శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులకు పంపించారు. ఈ వడ్లు శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు ఒలిచి, తలంబ్రాలుగా చేస్తున్నారు. శనివారం భూపాలపల్లి రామదాసు తిరుపతి అద్వర్యంలో భద్రాచలం ఆలయం ఈవోకు అప్పగించనున్నట్లు చంద్రకళ తెలిపారు. ఈ అదృష్ట భాగ్యం కలిగించిన రామదాసు తిరుపతికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, కొండు రమాదేవి, జనగాం రాజేశ్వరీ, ఆలయ కమిటీ చెప్యాల సత్యానారయణరావు, పాల్గొన్నారు.

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేసవి పని వేళలు మార్చాలి
## ఆర్ జి వన్ జనరల్ మేనేజర్ కి వినతిపత్రం అందించిన కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) మార్చి నెలలోనే వేసవి ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున సింగరేణిలో ఆర్ జీ 1 డివిజన్ లోపనిచేస్తున్న అన్ని ఏరియాలో ఉన్న సివిల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని కోరుతూ ఆర్ జీ 1 ఆఫీస్ చాంబర్లో వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే పని వేళలు మార్చాలని అన్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు విధులు నిర్వహించాలని ముఖ్యంగా సివిల్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈ పని వేళలు మార్చాలని కోరారు. అలాగే అన్ని విభాగాల కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగాతక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు కూడా పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో అగోమ్య చరణంలో కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు ఉన్నాయని ఈనాడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని తక్షణమే కార్మికుల వేతనాలు పెంచే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని సందర్భంగా కోరారు.

# రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం చారిత్రాత్మకం
## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగంధర్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో ఈరోజు సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో సంబరాలు జరుపుకునే కార్యక్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గార్ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, స్వీట్ల పంపిణీ జరిపిన అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ మాట్లాడుతూ,అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టడానికి ముందు, ఈ అంశంపై తీవ్ర చర్చలు జరిగాయి. ఎస్సీ వర్గీకరణ కోసం జరిపిన నిరసనలు, ప్రజల ఆకాంక్షలు, మరియు ప్రభుత్వానికి ఇచ్చిన ఒత్తిడి కారణంగా ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. బిల్ ఆమోదం తరువాత, గోదావరిఖని చౌరస్తాలో తమ విజయాన్ని పంచుకున్నామని,ఈ సంబరాలు ఆర్థిక,సామాజిక వికాసం కోసం ముఖ్యమైన అంచనాలని సూచిస్తున్నాయి. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకోవడం ద్వారా ఎస్సీ వర్గానికి ప్రత్యేకమైన అవకాశాలను అందించనుంది.ఇది రాజకీయ మైదానంలో ఒక నూతన దిశగా చలనాన్ని సూచిస్తోంది, తద్వారా సామాన్య ప్రజలకు మరింత శ్రేయస్సు కలిగించగలుగుతుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు మరియు భవిష్యత్తులో మరింత కార్యక్రమాలకు అండగా ఉంటామని తెలియజేశారు.ఇలాంటి విజయాలు, పార్టీకి సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో, మరియు ప్రజల మద్దతు పొందడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన
# కాంగ్రెస్ పార్టీ నాయకులు మియాపురం శశి కాంత్



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూర్ మండల కేంద్రంలోని మజీద్ ఆవరణలో ముస్లిం సోదరుల కోసం బీర్కూర్ మండల నాయకులు మియాపురం శశి కాంత్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.శశి కాంత్ మాట్లాడుతూముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరులకు శుభాకాంక్షలు తెలియచేసి బీర్కూర్ మండల కేంద్రంలో కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలు అన్నదమ్ముల కలిసి మెలిసి ఉండడం జరుగుతుంది అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్ పాటిల్,అర్రిఫ్, లడేగం గంగాధర్,మన్మన్,కొరిమె రఘు, ఆవారి ప్రవీణ్,పృథ్వి,అశోక్,అజార్,మేఘనాత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# కొడకంచిలో సిసి రోడ్ల నిర్మాణం
## జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో..



జిన్నారం, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలోని ప్రతి ఒక్క వార్డులోని సిసి రోడ్ల సమస్యను గుర్తించి పూర్తిస్థాయిలో గ్రామంలో ఎక్కడ ఉన్న సిసి రోడ్ల నిర్మాణం ఎన్జీఆర్ఎస్ నిధుల సహాయంతో సిసి రోడ్ల నిర్మాణం మరియు అండర్ డ్రైనేజ్ నిర్మాణాలను చేపట్టడం జరిగింది. గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జిన్నారం మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ పేర్కొన్నారు. అంతేకాకుండా మండల పరిధిలోని ఎక్కడ ఉన్న ప్రతి గ్రామాన సమస్యలను వెలికి తీసి పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ అభిలాష్ గౌడ్, వార్డు సభ్యులు పాతూరి మల్లేష్, కిష్టంగారి హరి శంకర్ గౌడ్, గ్రామ పెద్దలు మక్తల కృష్ణ గౌడ్, మద్దికుంట వీరేందర్, బొందిలి సురేష్, వడ్ల రవి చారి, శీనంగారం వెంకటేష్, బాలేష్, మహేష్, సుధాకర్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతిని కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ , ఇతర సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతితో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ప్రజాసంబంధిత అంశాలు మరియు ఇతర కీలక విషయాలపై చర్చ జరిగాయి.రాష్ట్రపతిని కలిసిన ప్రత్యేక సందర్భంలో గడ్డం వంశీకృష్ణ రాష్ట్ర అభివృద్ధికి, పెద్దపెల్లి అభివృద్ధికి కేంద్రం యొక్క తోడ్పాటును అందించాలని కోరారు.

# విద్యార్థుల కోసం నూతన బస్సు సర్వీస్ ప్రారంభం



జిన్నారం : (శుభోదయం న్యూస్)జిన్నారం మండలంలోని విద్యార్థినీ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిన్నారం నుండి సికింద్రాబాద్ వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థుల కోసం జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ప్రత్యేక చొరవతో జీడిమెట్ల డిపో మేనేజర్ తో మాట్లాడి ఉదయం 7 గంటలకు జిన్నారం నుండి సికింద్రాబాద్ వెళ్లే బస్సు రూట్ ను ప్రారంభించడం జరిగింది. నూతన బస్సును జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగింది. జిన్నారం నుండి హైదరాబాద్ కు వెళ్లే విద్యార్థులకు ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా ఉదయం పూట ఈ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ప్రజలు మహిళలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ బస్సు సర్వీస్ తో ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు మహిళలకు మరింత సౌకర్యంగా ప్రయాణం చేయడానికి వీలు కల్పించినందుకు జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మరియు ఈరోజు నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ పరీక్షల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ మంచి ఉత్తీర్ణులతో పాస్ కావాలని మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, కోరబోయిన నరేష్, యనగండ్ల నరేందర్, పల్నాటి భాస్కర్, గోకర్ వెంకటేష్, పుట్టి భాస్కర్, ఎరవలి ప్రవీణ్, విష్ణుమూర్తి, రొయ్యపల్లి రవి, సంజీవ, నాగారం యాదగిరి, బాలు, కోరబోయిన నర్సింలు, యాదయ్య, పాపయ్య, మహేష్, సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



అనంతగిరి, మార్చి.21 శుభోదయం న్యూస్: మండల పరిధిలోని వసంతపురం ఆవాస గ్రామమైన తెల్లబండలో శుక్రవారం 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకుడు బుర్ర పుల్లారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యురాలిగా ఉత్తమ్ పద్మావతి రెడ్డి గెలిచిన అనతికాలంలోనే మండలాన్ని జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు.ఇటీవల కాలంలో డబల్ రోడ్లు,మంచినీటి సౌకర్యం తో పాటు మండలంలోని అన్ని గ్రామంలో సుమారు కోటి రూపాయలతో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతుల వెంకయటయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు సైధ,కార్యదర్శి లక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి
## రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము



అనంతగిరి, మార్చి 21. శుభోదయం న్యూస్: రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు రజక వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి ఆధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నాయిని, ప్రభుత్వం సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రజకుల సంక్షేమానికి రూ:1000 కోట్లు కేటాయించాలను రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...2025-06 సంవత్సర బడ్జెట్ లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ:200కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. ఉచిత విద్యుత్ పథకానికి రూ:150కోట్లు, సంక్షేమ మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మాణానికి కేవలం రూ:50 కోట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 4000 రజక సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు. రజక వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ రజక వృత్తి దారుల కోరుకుంటున్నారు . మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ- ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ ధోబిఘాట్లను, నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ:10 లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వృత్తి పనిలోవృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని,సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలనని రాము కోరారు.

# ఆనందోత్సాహంతో నిండిన
# అనిశ్విత పట్టు వస్త్రాలంకరణ వేడుక



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (మార్చి 20): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ మండలంలోని జెండగూడ గ్రామంలో నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు చునర్కార్ అనిల్ - కవిత దంపతుల కుమార్తె అనిశ్విత కు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టి ఆర్ 9 కేబుల్ టీవీ సిర్పూర్ డివిజన్ రిపోర్టర్ డోంగ్రీ రవీందర్ హాజరై, చిన్నారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, పెద్ద సంఖ్యలో హాజరై, చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనిశ్విత నూతన వస్త్రధారణలో అందంగా మెరిసిపోగా, ఆమెను ఆశీర్వదించిన పెద్దలు "చిన్నారి భవిష్యత్తులో విద్యా మరియు ఇతర రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలి అంటూ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టి ఆర్ 9 కేబుల్ టీవీ సిర్పూర్ డివిజన్ రిపోర్టర్ డోంగ్రీ రవీందర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మధ్య ప్రేమను చూడటం ఎంతో హృదయాన్ని హత్తుకునే విషయం" అని పేర్కొన్నారు. పండుగ వాతావరణంలో కొనసాగిన ఈ వేడుక గ్రామాన్ని సంతోష భరితంగా మార్చింది. విందు భోజనాలతో శుభాకాంక్షలతో కుటుంబ సభ్యుల ఉత్సాహంతో ఈ వేడుక మరింత ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో చునర్కార్, దీపక్ - దర్శన, దుర్గం రవి - కావేరి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా తిరుమలేశు ని దర్శించుకున్న..
## తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్,
## సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్..



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్):ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న సికింద్రాబాద్ కంటెస్ట్ ఎమ్మెల్యే సంతోష్ కుమార్,మరియు తెలంగాణ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నామన్నారు.

# నెరవాటి మల్టీ స్పెషాలిటీ
# అసుపత్రిలో మూడు రోజులు ఉచిత ఓపి వైద్య సేవలు




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): జిల్లా పరిధిలోని పద్మావతినగర్ లో నూతన ప్రారంభోత్సవం సందర్భంగా నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో మార్చి 20, 21,22 వ తేదీ మూడు రోజుల పాటు ఉచిత ఓపితో వైద్య సేవలు అందిస్తామని ప్రముఖ ఈఎన్టిటి సర్జన్ నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ తెలియజేశారు.ఈ అవకాశంను నంద్యాల జిల్లా ప్రజలు మరియు నంద్యాల గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,వివరాలకు 9704130234 సంప్రదించాలని కోరారు.

# నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో పోలీసు చట్టంలోని
# 30 సెక్షన్ యాక్ట్ అమలులో ఉంది: ఎ ఎస్పీ మంద జావళి



నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లు అనగా నంద్యాల టౌన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు మహనంది, బండిఆత్మకూరు, గోస్పాడు, పాణ్యం మరియు గడివేముల పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీసు చట్టంలోని 30 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరైనా గానీ ఏవైనా సభలు, సమావేశాలు,ర్యాలీలు, ఉత్సవాలు, ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహించుకొదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి తీసుకోవలయును.సభలు, ఊరేగింపులు మరియు బహిరంగ సభలను నియంత్రించకపోతే, శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజాజీవనానికి ప్రమాదం, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.కావున పై పేర్కొన్న షరతులకు సంబంధించిన ఏదైనా ఉల్లంఘన చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది మరియు ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించవలసి ఉంటుంది మరియు పోలీసు చట్టంలోని 30 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## నేటి నుంచి కెజిబివీల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి : ప్రిన్సిపాల్ షాహీన్...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన తుగ్గలి లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కె జి బి వి) 2025-26 విద్యా సంవత్సరంకు సంబంధించి ప్రవేశాలకు అర్హులైన వారు మార్చి 22 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ షాహీన్ తెలిపారు. శుక్రవారం తుగ్గలి లోనే కేజీబీవీలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రిన్సిపల్ షాహీన్ మాట్లాడుతూ మార్చి 22వ తేదీ నుండి ఆసక్తి, అర్హత గల బాలికలు ఏప్రిల్ 11వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ఆమె తెలిపారు. కేజీబీవీల్లో 6 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు, అలాగే 7,8,9,10, తరగతిలో మిగిలి వున్న సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. అనాధలు,బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్ ,పేద ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ భీపీఎల్ బాలికలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థుల పేరెంట్స్ వార్షిక ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ 1.40 లక్షలు మించకుండా ఉండాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా మెసేజ్ తెలియజేస్తామని తెలిపారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో పాల్గొన్న,.... ఆకుపాటి




పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణం నందు శుక్రవారం చెత్త సంపద కేంద్రంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ముఖ్యఅతిథిగా జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తడి చెత్త పొడి చెత్త వల్ల వర్మి కంపోస్ట్ తయారవుతుందని దానిని మొక్కలు పెంచుటకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు అనంతరం మండల పార్టీ అధ్యక్షులు వారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఇటువంటి కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆయన అన్నారు.

## ప్రపంచ జల దినోత్సవం-పల్లె పండుగ పనుల ప్రగతిపై అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): 22న ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా లక్ష్యం మేరకు నీటి కుంటల పనులను ప్రారంభించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ సచివాలయం నుండి ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 1/3 వ వంతు అటవీ భూములు ఉన్నాయని... 14 మండలాలలో 48 చెంచు గూడెంలలో గిరిజనులు నివసిస్తున్నారని ఆర్ఓఎఫ్ఆర్ కింద ఇచ్చిన పంట పొలాలలో నీటి నిల్వ కోసం నీటి కుంటల ఏర్పాటుకు అనుమతించాలని డిప్యూటీ సీఎంను కోరారు. నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజనులకు ఇచ్చిన భూములలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అనుసంధానం చేసి ఫారం పాండ్ల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ కోరారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ నీటి సంరక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి రాజకమారి, డిఆర్ఓ రాము నాయక్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## లింగసముద్రం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నారాయణ



లింగసముద్రం కే సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎం.నారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై మహమ్మద్ సుభానిని ఉన్నతాధికారులు విఆర్ కు బదిలీ చేశారు. పల్నాడు జిల్లాలో పనిచేస్తున్న నారాయణను బదిలీపై లింగసముద్రం ఎస్సైగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను పరిరక్షించడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలకు చోటు లేకుండా పనిచేయడం జరుగుతుందని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ప్రజలతో మమేకమై పనిచేయడం జరుగుతుందని తెలియజేశారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య ...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): తుగ్గలి మండలం తుగ్గలి గ్రామంలో ముక్కెళ్ల కౌలుట్లయ్య అప్పుల బాధతో తన పొలంలో పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రైతు ఆత్మహత్య చేసుకున్న.ఘటన శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు పొలానికి వెళ్ళొస్తా అని కుటుంబ సభ్యులతో చెప్పి వెళ్ళాడు. ఉదయం వెళ్లిన వ్యక్తి ఇంకా తిరిగి రాలేదని మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పొలం వెళ్లి చూడగా రాయల్ -5 మందు డబ్బా పక్కనే పడి ఉంది నోటి నుండి నురగ కూడా ఉంది.మృతుడి కుమారుడు ముక్కెళ్ల లక్ష్మణ స్వామి తెలియచేశాడు. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తుగ్గలి గ్రామానికి చెందిన ముక్కెళ్ల కౌలుట్లయ్య(66) అనే రైతు తనకున్న ఆరెకరాలు వ్యవసాయం చేసుకుంటూ మరియు 20 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు.గత ఐదు సంవత్సరముల నుండి దిగుబడి లేక వ్యవసాయానికి చేసిన 10 లక్షల అప్పులతో పాటుగా పంట దిగుబడి రాక దిగులు చెందాడు.అప్పులు ఎలా తీర్చగలను అంటూ మార్చి 21న పంటలకు వాడే గడ్డి మందు తాగాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే తుగ్గలి లోనే గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం పత్తికొండ లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ రైతు శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు మరణించాడు. మృతునికి భార్య ముక్కెళ్ల లక్ష్మీదేవీ, ఇద్దరు పిల్లలు లక్ష్మణస్వామి మల్లికార్జున ఉన్నారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## పలు దుకాణాల బయో ఉత్పత్తుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): జిల్లా వ్యవసాయ అధికారి వై.వి మురళీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లాలో గల ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాల్లో బయో ఉత్పత్తుల అమ్మకాలపై వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ మరియు మండల వ్యవసాయ అధికారి స్వప్నికా రెడ్డి గోస్పాడు లోని పలు దుకాణాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా న్యూ శ్రీకర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, సాయి కృష్ణ అగ్రో ఏజెన్సీస్ దుకాణాలందు బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించి అనుమతి పత్రాలను, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, దుకాణంలోని నిలువలను పరిశీలించి సరైన ధ్రువపత్రాలు సమర్పించనందువలన బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించి సుమారు 53,000 విలువగల బయో ఉత్పత్తుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు.ఈ సందర్భంగా ఆత్మకూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన బయో ఉత్పత్తులను దుకాణదారులు విక్రయించాలని అదేవిధంగా బయో ఉత్పత్తుల అమ్మకాలను అవసరమైన అన్ని ధ్రువపత్రాలు దుకాణం దారులు సరిగా నిర్వహించాలని లేనిచో ఎఫ్ సి ఓ 1985 చట్ట ప్రకారం దుకాణాల లైసెన్సు రద్దు చేయుటకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర....



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణం నందు శుక్రవారం చెత్త సంపద కేంద్రంలో జరిగిన స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు అని ఆయన అన్నారు ప్లాస్టిక్ నిర్మూలన మరియు మొక్కలు నాటడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మరియు ప్రజలకు పర్యావరణ పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు అనంతరం ఈఓఆర్డి అరవింద రెడ్డి మాట్లాడుతూ ఎల్ టి సి డ్రైవింగ్ క్లాసులు ఆరు రోజులు జరుగుతాయని ఆమె తెలిపారు మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ ను సద్వినియోపరుచుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పెదగార్లపాడుకు చెందిన వ్యక్తి మృతి




పిడుగురాళ్ల, శుభోదయం న్యూస్: పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు సమీపంలో కరాలపాడు క్రాస్ రోడ్డు వద్ద ఈరోజు కొద్దిసేపటి క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో దాచేపల్లి మండలం పెదగార్లపాడు గ్రామానికి చెందిన రోశయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు..... భార్యకు గాయాలు కావడంతో ప్రస్తుతం పిడుగురాళ్ల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.... భార్యాభర్తలిద్దరూ గార్లపాడు నుంచి కరాలపాడు పని నిమిత్తం వెళ్తుండగా ఒక కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది.... పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మిత్రుడు అవినాష్ కి ఘన సన్మానం



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా 3వ సారి ఎన్నిక ఐన కంచర్ల అవినాష్ గారిని సన్మానించిన- రాష్ట్ర టీడీపీ నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్,బాపట్లలో ఈ రోజు శుక్రవారం నాడు, బాపట్ల బార్ ఎలక్షన్ లో 3వ సారి ప్రసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నిక ఐన మా మిత్రుడు, సీనియర్ న్యాయవది, టీడీపీ లీడర్, కంచర్ల అవినాష్ గారి మా స్వగ్రహం వచ్చిన సందర్భంగా ఆయనను టీడీపీ లీడర్, యానాది హక్కుల పోరాట సమితి ప్రెసిడెంట్ తిరువీధుల శంకర ప్రసాద్, శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానిచడం జరిగినది, ఈ కార్యక్రమం లో హైకోర్టు లాయర్, మాదాషు జయ ప్రకాష్, నల్లమోతు శామ్యూల్ జాన్సన్, పి. మల్లికార్జున రెడ్డి,పులిపాటి రమేష్,జిడుగు కోటేశ్వరరావు, తదితరులు పాలుగొని సన్మానిచ్చినారు.

## 6500 కిలోమీటర్లు సైకిల్ యాత్ర డిప్యూటీ కమాండెంట్



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: 50 మంది సైక్లిస్టు ఫిట్ ఇండియా కోసం కలకత్తా నుండి కన్యాకుమారి వరకు, 6,500 కిలోమీటర్ల సైకిల్ యాత్ర డిప్యూటీ కమాండెంట్ అసబ్ దేవాంగన్ సారధ్యంలో ఆయన మాట్లాడుతూ మార్చి10న కలకత్తా నుండి ప్రారంభించారనికన్యా కుమారికి ఈనెల 31 కి చేరుకుంటారని తెలిపారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్మగ్లింగ్ చేయకూడదని, ఆడపిల్లలను రక్షించి, ఆడపిల్లలను చదివించాలని, ఫిట్ ఇండియా కోసం శుక్రవారం మచిలీపట్నం నుండి బాపట్ల చేరుకున్నారు. వారికి కమ్మ జనసేన సమితి ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఆతిథ్యం ఇచ్చారు. స్వాగతం పలికిన వారిలో అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రెటరీ రామినేని వెంకటేశ్వరరావు, మానం భద్రయ్య, రూరల్ సిఐ. కె.శ్రీనివాసరావు, మున్సిపల్ ఏ.ఈ ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

## బకాయిల చెల్లింపు ప్రభుత్వ నిర్ణయం ఉద్యోగులకు వరం
## టి ఎన్ టి యు జిల్లా అధ్యక్షుడు అర్రిబోయిన హర్షం



సింగరాయకొండ, మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): ఎంతో కాలంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన సి పి ఎస్,జి పి ఎఫ్, ఎపి జి ఎ ఐ బకాయిల చెల్లింపు ఇనకు ఎన్ డి ఎ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న చర్యల పట్ల ప్రకాశం జిల్లా తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు అర్రిబోయిన రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఆమేరకు సింగరాయకొండ లో మీడియాతో మాట్లాడుతూ ఎంతో కాలంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎన్ డి ఎ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల ఆరు వేల రెండువందల బకాయిలు చెల్లించేందుకు తీసుకున్న చొరవ ఉద్యోగులు వారి కుటుంబాలకు వరం అని ఆయన కొనియాడారు. అదే విధంగా ఈ ఏడాది జనవరి లో వెయ్యి ముప్పై మూడు కోట్ల బకాయిలు చెల్లించిన ప్రభుత్వం తాజాగా ప్రకటించిన బకాయిల చెల్లింపు ఉద్యోగుల లో ఆనందాన్ని నింపిందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం తో భరోసా వచ్చిందన్నారు.

## గిరిజన చిన్నారుల విద్యను ప్రోత్సహించాలి : సర్పంచ్ లేళ్లపల్లి లలిత



సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): చాగొల్లు గ్రామ పంచాయితీ సర్పంచ్ లేళ్లపల్లి లలిత అమెరికాలో ఉంటున్న తన కుమారుడు రవి శేఖర్ పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు ఉలవపాడు ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న గిరిజన కాలనీ చిన్నారులకు, వయోజనులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషిని ఉన్నత స్థానంలో ఉంచేది విద్య అని, గిరిజన చిన్నారులు చక్కగా చదువుకొని మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు.అదేవిధంగా సాయంకాలం సమయంలో విద్యార్థులకు ట్యూషన్స్ చెప్పుటకు ఒక ట్యూటర్ ను ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు పిల్లలను తమ వెంట పొలం పనులకి తీసుకొనిపోకుండా గిరిజన చిన్నారులకు ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పరిచిన ఆశ్రమ పాఠశాలను,గిరిజన సంక్షేమ వసతి గృహాలను వినియోగించుకోవాలని సంఘ పెద్దలకు తెలియజేశారు. కార్యక్రమంలో లేళ్లపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గిరిజనులకు పోషకాహార కిట్టు



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ద్వారా అందించిన తొమ్మిది రకాల పోషకాహార పదార్థాలను ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలను అనుసరించి చిన్నారుట్ల అలాగే పెద్దారుట్ల గిరిజన గ్రామాలలో పోషకాహార పదార్థాలను కిట్టు రూపంలో గిరిజనులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టి.ఎన్.టి. యు సి ప్రధాన అధ్యక్షుడు బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఇటువంటి పోషకాహార పదార్థాల కిట్టును ఇవ్వలేదు అంతకుముందు చంద్రబాబు ప్రభుత్వంలో ఈ పోషకాహార పదార్థాల కిట్టునిచ్చారు మరల తిరిగి చంద్రబాబు గవర్నమెంట్ లో గిరిజనులకు ఈ



పోషకాహార పదార్థాల కిట్లు ఇస్తున్నారు. అదేవిధంగా ఐటీడీఏ వారికి గత ప్రభుత్వంలో వెహికల్ డీజిల్ కు కూడా అమౌంట్ లేదు కానీ ఈ ప్రభుత్వంలో ఐటిడిఏ వారికి సరైన సమయంలో జీతాలు ఇస్తున్నారు కావున మీరందరూ చంద్రబాబు ప్రవేశపెట్టినటువంటి ఈ పోషకాహార పదార్థాల కిట్టును వినియోగించుకొని మీరందరూ మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో బట్టు సుధాకర్ రెడ్డి బొచ్చు వీరారెడ్డి షేక్ మంజూర్ కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్ అలాగే ఐటీడీఏ సిబ్బంది మరియు చిన్నారుట్ల పెద్దారుట్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కి అభినందనలు తెలిపిన సాంత్వన సేవా సమితి డైరెక్టర్ రావినూతల జయ కుమార్



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ): జాతీయస్థాయిలో స్కోచ్ అవార్డు సాధించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి తమిమ్ అన్సారీయాని సాంత్వన సేవా సమితి డైరెక్టర్ జయ కుమార్ అభినందించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు బాల్యం కార్యక్రమంతో స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, బాండెడ్ చైల్డ్ లేబర్స్ అరికట్టడంలో కలెక్టర్ పనితీరు అద్భుతం అని తెలిపారు. ఈ సందర్భంగా బంగారు బాల్యం పై తను చేసిన వివిధ కార్యక్రమాల డాక్యుమెంటరీని ఆమెకు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగారు బాల్యం కార్యక్రమంలో సంతన సేవా సమితి పనితీరును ఆమె అభినందించారు. సంస్థ డైరెక్టర్ జయ కుమార్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంత్వన సిబ్బంది పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ బికే పార్థసారథి



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య (శుభోదయం న్యూస్): అనంతపురం పట్టణం లోని ఆర్. కన్వెన్షన్ హాల్ నందు శుక్రవారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దివంగత చమన్ సాబ్ కుమారుడు ఉమర్



ముగ్తియార్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లాకు చెందిన పలువు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దివంగత మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చమన్ సాబ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీల ఆకలి తీర్చడం నా పూర్వ జన్మ పుణ్యం : లేపాక్షి ఆలయ చైర్మన్





లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) : లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు శ్రీమతి కీ,, శే,, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ ఈ రోజు (21-03-25) దాదాపు 50 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది. కరణం శ్రీ రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృమూర్థులకు(గర్భిణి లకు) భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.

## భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి
## మున్సిపల్ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్): పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని పెద్ద బజారు పీర్ల సావిడి తదితర ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి పై మహిళలు రోడ్డు ఎక్కిన విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత సీరియస్ అంశంగా పరిగణించారు. పుట్టపర్తి లో తాగునీటి సమస్య తలెత్తకుండా తక్షణం చర్యలు చేపట్టాలని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందని మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతమైతే శాఖాపరమైన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని నీటి ఎద్దడి ఉన్న ఆయా కాలనీలను ముందస్తుగా గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజల




సమస్యలు గాలికి వదిలేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ విషయాలపై తన దృష్టికి లేదా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి లేదా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇకపై పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో త్రాగునీటి సమస్య ఉన్నట్లు తిరిగి ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వారిపై పాలనా పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సంబంధిత మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పుట్టపర్తి లో త్రాగునీటి ఎద్దడి పై మీడియాలో వచ్చిన కథనంపై స్పందించి పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ,త్రాగు నీటి విభాగం అధికారులతో విజయవాడ నుంచి ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రధాన సమస్యలైన త్రాగునీరు పారిశుధ్యం వైద్యం వంటి విషయాల్లో అధికారులు బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో త్రాగునీటి ఎద్దడి లేకుండా తక్షణం నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్టపర్తి మున్సిపల్ అధికారులు సంబంధిత ప్రాంతాల్లో ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేశారు. సంబంధిత కాలనీలో కాలిపోయిన మోటార్లను వెంటనే మరమ్మతు చేసి నీటిని విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద తెలిపారు.

## గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద మోరాయించిన మోటరు తక్షణం మరమ్మతులు చేయించాలని
## ఆదేశాలు జారేసిన మున్సిపల్ చైర్మన్ డి రమేష్, కమిషనర్



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్ )హిందూపురానికి తాగునీరు అందిస్తున్న గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద మోటరు శుక్రవారం తెల్లవారుజామున మొరాయించింది. సమాచారం అందుకున్న మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కమిషనర్ సంగం శ్రీనివాసులు సిబ్బందితో ఉదయమే గొల్లపల్లి రిజర్వాయర్ వద్దకు చేరుకుని యంత్రాలను పరిశీలించారు. అనంతపురం నుంచి మెకానిక్ను పిలిపించి వారితో మాట్లాడారు వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా తక్షణ మరమ్మత్తులు




చేయించాలని అందుకు కావలసిన మెటీరియల్స్ ఇతరత అవసరాలను సమకూరుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ హిందూపురానికి గొల్లపల్లి రిజర్వాయర్ నుండి రోజు10 ఎం ఎల్ డి నీరు సరఫరా అవుతుందనీ ఒకసారి విద్యుత్ అంతరాయం చిన్న చిన్న రిపేర్లు వల్ల ఒకరోజు 8 నుండి 9 ఎం.ఎల్.డి సరఫరా అవుతుందని అలాంటప్పుడు పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో నీరు అందించలేమని సదరు విషయాన్ని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లామని ఆయన ఆదేశాలతో అందుకోసం ప్రత్యేకంగా సరఫరా సామర్థ్యాన్ని పెంచే విధంగా ప్రణాళికల సిద్ధం చేస్తున్నామన్నారు. మరో 15 రోజుల్లో అన్ని పరిస్థితులు సర్దుకుంటాయని నీటి సరఫరా సామర్థ్యం 10 నుండి 16 ఎం ఎల్ డి అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్, మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్ ఆయూబ్ ,దుర్గా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిరోమణి అవార్డు గ్రహీత 9వ వార్డుకౌన్సిలర్ విపి మంజులకు అభినందనల వెల్లువ



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్) : మహిళా దినోత్సవం పక్షోత్సవాలలో భాగంగా పెనుకొండ మార్కెట్ యార్డ్ నందు జిల్లా రచయితల సంఘం, జాబిల్లి మాసపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న , పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, షిర్డీ సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్ప ల చేతుల మీదుగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 25 మందికి మహిళా శిరోమణి అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపాలిటీ 9వ వార్డ్ కౌన్సిలర్ విపి మంజులనవీన్ మహిళా శిరోమణి అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. అవార్డు అందుకున్న విషయం తెలుసుకున్న మంజులనవీన్ శ్రేయోభిలాషులు, బంధువులు, స్నేహితులు,వార్డు పరిధిలోని ప్రజలు ప్రతిరోజు శుభాభినందనలు తెలుపుతూ పుష్పగుచ్ఛములు అందజేసి శాలువాతో సన్మానిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం హిందూపురం మున్సిపాలిటీ 9 వ వార్డు సచివాలయం సిబ్బంది మహిళా శిరోమణి అవార్డు గ్రహీత కౌన్సిలర్ విపి మంజులనవీన్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీలకు ప్రాధాన్యత లేని ఎస్సీ నియోజకవర్గం..!!
## మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి(ఏ)వర్గానికి వరిస్తుంది..!!

నందికొట్కూర్)నందికొట్కూరు నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గం గా మారి 20 సంవత్సరాలు అయినను ఎస్సీలకు అందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి నందికొట్కూర్ నియోజకవర్గం లోని ప్రధానమైన మార్కెట్ యార్డ్ కో-ఆపరేటివ్ సొసైటీ వివిధ శాఖలకు చెందిన నామినేటెడ్ పదవులు అగ్రవర్ణాలకే తప్ప ఎస్సీ,బీసీలకు అందని ద్రాక్ష పండులా మారిపోయింది. ప్రభుత్వాలు మారిన ఎస్సీ నియోజకవర్గం అయినా ఎస్సీల తలరాతలు మారని వైనం చాలామంది ఎస్సీలు,బీసీలు తమ యొక్క నియోజకవర్గం ఎస్సీగా మారినందుకు సంతోషపడాలా లేకపోతే ఎస్సీ తలరాత మారానందుకా బాధపడాలోఅర్థం కాకుండా ఉన్నటువంటి పరిస్థితి నెలకొందని చెప్పుకొస్తున్నారు. రాజకీయ నాయకులు అన్ని కుల మతాలకు సమానం.. ఒక ప్రక్క అందరికీ సమానము అందరిని ఒకే రకం చూస్తుంటామంటూనే అగ్రవర్ణాలకు ఆదరిస్తూ అనగారిన వర్గాలను అణగతగ్గుతూ ఉన్నారని నిదర్శనం గా ఉందని కొంతమంది దళిత ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం సమాచారం తెలుస్తుంది.నందికొట్కూరు ఎస్సీ నియోజకవర్గంలో ఈ పదవుల కొరకు ఎంతోమంది ఎస్సీ నాయకులు బీసీ నాయకులు ఉన్నునుగాని అగ్రవర్ణాలకే పెద్దపీటవేయడం ఎంతవరకు న్యాయమని దళిత నాయకుల ఎదురు చూపు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కొరకు కాకర్ల చిన్న వెంకటస్వామి, తమ్మడపల్లి విక్టర్.వినిల్ కుమార్. కాత రమేష్ రెడ్డి. కొనేటమ్మపల్లి రఘురాం రెడ్డి. వీరం ప్రసాద్ రెడ్డి. ఇంకా బీసీ నాయకులు అర్హులుగా ఎదురుచూపు తున్నట్లు అధిష్టానం వద్ద పావులు కదుపుతున్నాట్లు వినిపిస్తోంది. అదే రకంగా నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి అయిన గౌరు వెంకట్ రెడ్డి అనుచరునికిలభిస్తుందా?? తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ అయిన మాండ్ర శివానందరెడ్డి అనుచర వర్గానికి లభిస్తుందా..?? నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి. నంద్యాల ఎంపి అయినా బైరెడ్డి శబరి అనుచరులకు లభిస్తుందో..?? వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్. తడికల శివకుమార్ సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో బోరం లక్ష్మి చేరిక.

చర్ల. ) చర్ల మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో కొత్తపల్లి పంచాయతీలోని దండుపేట గ్రామానికి చెందిన విద్యావంతురాలు బోరం లక్ష్మి బి ఎస్పీ పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ ఆధ్వర్యంలో బహుజన సమాజ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా తడికల శివకుమార్ మాట్లాడుతూ.మహిళలు రాజకీయాలు చేయడం ద్వారానే మహిళా సాధికారత ఏర్పడుతుందని అధికారానికి దూరమైన జాతులను రాజ్యాధికారంలోకి తీసుకురావడమే బిఎస్పీ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. విద్యావంతురాలైన బోర%శీ% లక్ష్మి ఎస్సీ, ఎస్టీ బీసీ లను ఐక్యం చేస్తుందని పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని బహుజనులను చైతన్యం చేస్తుందని ప్రజలకు ఉన్నతమైన సేవలు అందిస్తుందని మాకు ఆమెపై అపారమైన నమ్మకం ఉంది అన్నారు. బోరం లక్ష్మి కుటుంబానికి బీఎస్పీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ భద్రాచలం

# రియాన్ పరాగ్ విధ్వంసకర శతకం..
# 16 ఫోర్లు, 10 సిక్సర్లతో..!

# స్పోర్ట్స్ న్యూస్



ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందే రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగుల బ్యాటింగ్ ఊచకోత మొదలైంది. నిన్న జరిగిన ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లో ముగ్గురు రాయల్స్ బ్యాటర్లు చెలరేగిపోయారు.స్టార్ బాయ్ రియాన్ పరాగ్, వికెట్‌కీపర్ బ్యాటర్ ధృవ్ జురెల్ విధ్వంసకర సెంచరీలతో విరుచుకుపడగా.. యువ సంచలనం యశస్వి జైస్వాల్ మెరుపు అర్ధ శతకంతో బీభత్సం సృష్టించాడు.రాజస్థాన్ రాయల్స్ రెండు గ్రూప్‌లుగా విడిపోయి ఆడిన మ్యాచ్‌లో తొలుత రియాన్ పరాగ్ శతకొట్టాడు. రియాన్ 64 బంతుల్లో 10 సిక్సర్లు, 16 ఫోర్ల సాయంతో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అనంతరం జురెల్ 44 బంతుల్లో 104 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆతర్వాత జైస్వాల్ 34 బంతుల్లో 83 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ముగ్గురిలో రియాన్ పరాగ్ విధ్వంసం ఓ రేంజ్‌లో సాగింది.రియాన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. రియాన్ తన వీర బాదుడును ముగించుకుని పెవిలియన్‌కు వెళ్తుండగా సహచరులు సంజూ, జైస్వాల్, జురెల్ ప్రశంసలతో ముంచెత్తారు. సంజూ 'వెల్ డన్ మచ్చా..నైస్ హిట్టింగ్' అనగా.. జైస్వాల్, జురెల్ 'వాట్ ఎ రియాన్' అంటూ అభినందించారు.

సహచరులు రియాన్‌ను అభినందిస్తున్న వీడియో రాయల్స్ తమ సోషల్‌మీడియా ఖాతాల్లో పోస్ట్ చేసింది.

కాగా, ఐపీఎల్ 2025 సీజన్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుండగా అన్ని జట్లు ప్రాక్టీస్‌ను ముమ్మరం చేశాయి. ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లు ఆడుతూ బిజీగా గడుపుతున్నాయి. మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్, ఆర్సీబీ మధ్య జరిగే మ్యాచ్‌తో ఐపీఎల్ 18వ ఎడిషన్ ప్రారంభం కానుంది.ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తమ ప్రయాణాన్ని మార్చి 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌తో ప్రారంభిస్తుంది. ఈ సీజన్‌లో రాయల్స్, సన్‌రైజర్స్ జట్లు బ్యాటింగ్ విస్ఫోటాలు కలిగి ఉన్నాయి. ఇరు జట్లలో విధ్వంసకర వీరులు ఉన్నారు. బౌలర్లను ఊచకోత కోయడంలో ఈ ఇరు జట్ల మధ్య పోటీ పెడితే ఎవరు గెలుస్తారో చెప్పలేం?.



సన్‌రైజర్స్‌లో ట్రవిస్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్ లాంటి విధ్వంసకర యోధులు ఉండగా.. రాయల్స్‌లో రియాన్ పరాగ్, ధృవ్ జురెల్, సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్, హెట్‌మైర్ లాంటి చిచ్చరపిడుగులు ఉన్నారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్..

పాట్ కమిన్స్ (కెప్టెన్), అథర్వ్ తైడే, అభినవ్ మనోహర్, అనికేత్ వర్మ, సచిన్ బేబి, ట్రవిస్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డి, కమిందు మెండిస్, వియాన్ ముల్డర్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, జీషన్ అన్సారీ, మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, రాహుల్ చాహర్, సిమర్‌జీత్ సింగ్, ఎషాన్ మలింగ, ఆడమ్ జంపా, జయదేవ్ ఉనద్కత్

రాజస్థాన్ రాయల్స్..

సంజూ శాంసన్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్, నితీశ్ రాణా, శుభమ్ దూబే, షిమ్రోన్ హెట్ మైర్, రియాన్ పరాగ్, యుధ్వీర్ సింగ్ చరక్, వనిందు హసరంగ, ధృవ్ జురెల్, కునాల్ సింగ్ రా థోడ్, సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, కు మార్ కార్తికేయ, ఆకాశ్ మధ్వాల్, క్వేనా మపాకా, మహీశ్ తీక్షణ, ఫజల్ హక్ ఫారూకీ, అశోక్ శర్మ, జోఫ్రా ఆర్చర్

# 'గోల్'తో ఛెత్రి పునరాగమనం

మాల్దీవులుపై 3-0 గోల్స్ తేడాతో భారత్ ఘనవిజయం

షిల్లాంగ్: అంతర్జాతీయ ఫుట్‌బాల్ పునరాగమనంలో భారత జట్టు కెప్టెన్ సునీల్ ఛెత్రి గోల్‌తో మెరిశాడు. ఫలితంగా 12 మ్యాచ్‌ల నుంచి విజయం లేకుండా సాగుతున్న భారత ఫుట్‌బాల్ జట్టు ఎట్టకేలకు గెలుపు రుచి చూసింది. అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్‌లో భారత్ 3-0 గోల్స్ తేడాతో మాల్దీవులుపై నెగ్గింది. భారత్ తరపున రాహుల్ (35వ నిమిషంలో), లిస్టన్ కొలాకో (66వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు.గత ఏడాది జూన్‌లో అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికిన 40 ఏళ్ల ఛెత్రి 77వ నిమిషంలో గోల్ చేసి జట్టు ఆధిక్యాన్ని మరింత పెంచాడు. ఛెత్రి కెరీర్‌లో ఇది 95వ అంతర్జాతీయ గోల్. తన రిటైర్మెంట్ తర్వాత జాతీయ జట్టు పేలవ ప్రదర్శన కారణంగా ఛెత్రి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. 286 రోజుల అనంతరం 'బ్లూ జెర్సీ'లో మైదానంలో అడుగు పెట్టాడు. సునీల్‌కు ఇది 152వ మ్యాచ్ కాగా... 16 నెలల తర్వాత భారత జట్టు తొలి విజయం నమోదు చేసుకుంది. మొనోలో భారత ఫుట్‌బాల్ జట్టు హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జట్టుకు ఇదే మొదటి గెలుపు. భారత జట్టు చివరిసారిగా ఫిఫా ప్రపంచకప్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో భాగంగా 2023 నవంబర్ 16న కువైట్‌పై విజయం సాధించింది.



# 'అక్షర్‌తో పోలిస్తే అతడికి కాస్త కష్టమే.. కోహ్లి సూపర్‌స్టార్‌డమ్‌తో పోటీ'

**విరాట్ కోహ్లి**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ - 2025లో ఐదు జట్లకు కొత్త కెప్టెన్లు వచ్చారు. లక్నో సూపర్ జెయింట్స్‌కు రిషభ్ పంత్ , పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు అక్షర్ పటేల్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు రజత్ పాటిదార్, కోల్‌కతా నైట్ రైడర్స్‌కు అజింక్య రహానే సారథ్యం వహించనున్నారు.అయితే, వీరిలో రజత్ , అక్షర్‌లకు ఐపీఎల్‌లో కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం లేదు. ఈ నేపథ్యంలో ఈసారి ఈ ఇద్దరు కఠిన సవాళ్లు ఎదుర్కోబోతున్నారని టీమిండియా మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ రాబిన్ ఊతప్ప అన్నాడు. అయితే, వీరిద్దరిలో రజత్‌తో పోలిస్తే అక్షర్‌పై ఒత్తిడి కాస్త తక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు.

**కోహ్లి సూపర్‌స్టార్‌డమ్‌తోనూ పోటీ**

ఇందుకు గల కారణాన్ని వెల్లడిస్తూ.. "అక్షర్ పటేల్, రజత్ పాటిదార్‌లను పోల్చి చూస్తే అక్షర్‌కు కాస్త వెసలుబాటు ఉంటుంది. జట్టు, సారథ్య బాధ్యతలు తీసుకోవడం కొత్తే అయినా.. కొంతమంది పాతవాళ్లు కూడా ఉండటం అక్షర్‌కు సానుకూలాంశం.రజత్‌కు కూడా జట్టులో కొంతమంది ఆటగాళ్లతో గతంలో ఆడిన అనుభవం ఉంది. కానీ.. అతడు మిగతా విషయాలతో పాటు.. విరాట్ కోహ్లి సూపర్‌స్టార్‌డమ్‌తోనూ పోటీ పడాల్సి ఉంటుంది. అతడిపై కోహ్లి ప్రభావం కచ్చితంగా ఉంటుంది. కెప్టెన్సీ నైపుణ్యాలు మెరగుపరచుకునే క్రమంలో ఒక్కోసారి కోహ్లిపైనే ఆధారపడాల్సి ఉంటుంది.

**కోహ్లి నీడలో కాకుండా..**

అయితే, నాకు తెలిసి రజత్‌కు ఆర్సీబీ మేనేజ్‌మెంట్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఉంటుందనిపిస్తోంది. కోహ్లి నీడలో కాకుండా.. రజత్ తన మార్కు చూపిస్తే బాగుంటుంది. ఏదేమైనా ఈసారి ఆర్సీబీ, కోల్‌కతా, ఢిల్లీ జట్లు తమ కొత్త కెప్టెన్లతో ఎలాంటి ఫలితాలు సాధిస్తాయో చూడాలని ఆతురతగా ఉంది.ముఖ్యంగా రజత్‌పైనే ఎక్కువ మంది దృష్టి సారిస్తారు అనడంలో సందేహం లేదు. ఆర్సీబీకి ఉన్న క్రేజ్ అలాంటిది. ఈ జట్టు ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు.. కాబట్టి రజత్ ఆ రాతను మారుస్తాడో లేదో చూడాలి. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్ జట్టుకు విజయాలు అందించిన ఘనత అతడికి ఉంది.అయితే, ఐపీఎల్‌లోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేయడం అంత సులువేమీ కాదు" అని రాబిన్ ఊతప్ప అభిప్రాయపడ్డాడు. కాగా ఐపీఎల్-2025 సీజన్ మార్చి 22న కోల్‌కతా- బెంగళూరు మధ్య మ్యాచ్‌తో మొదలుకానుంది.

**ఐపీఎల్-2025లో ఆర్సీబీ జట్టు**

విరాట్ కోహ్లి, రజత్ పటిదార్, యశ్ దయాళ్, జోష్ హాజల్‌వుడ్, ఫిల్ సాల్ట్,జితేశ్ శర్మ, భువనేశ్వర్ కుమార్, లియామ్ లివింగ్‌స్టోన్, రసిక్ ధార్, కృనాల్ పాండ్యా ,

టిమ్ డేవిడ్, జాకబ్ బెథెల్, సుయాశ్ శర్మ, దేవ్‌దత్ పడిక్కల్, తుషార, రొమారియో షెఫర్డ్, లుంగి ఎంగిడి, స్వప్నిల్ సింగ్, మనోజ్, మోహిత్ రాఠీ, అభినందన్, స్వస్తిక్ చికార.




# ఐఫోన్ 17 సిరీస్ వచ్చేస్తోంది.. ఎప్పుడంటే?




: టెక్ దిగ్గజం యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్‌కు యువతలో ఉండే క్రేజే వేరు. ఇప్పటికే ఐఫోన్ 16 సిరీస్ మార్కెట్లోకి రాగా.. తాజాగా ఐఫోన్ 17కు సంబంధించిన అదిరే అప్ డేట్ వైరల్ అవుతోంది. ఈ ఏడాది చివరిలో ఐఫోన్ 17 సిరీస్ లాంఛ్ కానున్నట్లు సమాచారం. అలాగే దీనికి సంబంధించిన డిజైన్, ఫీచర్ల గురించి కొన్ని లీక్‌లు బయటకు వచ్చాయి. ఇక యాపిల్ ప్రో మ్యాక్స్ వేరియంట్ స్థానంలో ఐఫోన్ 17 అల్ట్రా మోడల్‌ను ప్రవేశపెట్టనుందని సమాచారం. అల్ట్రా వేరియంట్ ప్రస్తుత ఐఫోన్ 16 ప్రో మాక్స్‌ను రిప్లేస్ చేయనుందని తెలుస్తోంది. ఇప్పటివరకు యాపిల్ స్మార్ట్‌ఫోన్‌లకు అల్ట్రా లేబుల్‌ను ఉపయోగించలేదు. లీకైన సమాచారం నిజమైతే.. యాపిల్ మొదటి అల్ట్రా ఫోన్‌గా ఐఫోన్ 17 ఎంట్రీ ఇవ్వనుంది. అలాగే, ఈసారి సిరీస్‌లో ప్లస్ మోడల్‌కు బదులుగా ఐఫోన్ 17 ఎయిర్‌ను లాంచ్ చేయవచ్చని తెలుస్తోంది. అలాగే, ఇది స్మాల్ డైనమిక్ ఐలాండ్‌తో వస్తుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ఆకర్షణీయమైన థర్మల్ మేనేజ్‌మెంట్ కోసం యాపిల్ అల్ట్రా మోడల్‌లో స్టీమ్ చాంబర్ కూలింగ్ సిస్టమ్‌ను అందించనున్నట్లు సమాచారం. అలాగే, ఐఫోన్ 17లో అనేక AI ఫీచర్లు ఉండనున్నట్లు తెలుస్తోంది. భారీ బ్యాటరీ సామర్థ్యం కలిగి ఉంటుందని, హ్యాండ్‌సెట్ మందమైన బిల్డ్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. అంతేకాదు, సింగిల్ ఛార్జ్‌పై 33 గంటల వీడియో ప్లేబ్యాక్ టైమ్ కూడా అందిస్తుందని చెబుతున్నారు. గత 2 నెలలుగా ఐఫోన్ 17 సిరీస్ గురించి అనేక పుకార్లు వస్తున్నాయి. రాబోయే హై-ఎండ్ ఐఫోన్ మోడల్స్ అల్యూమినియం ఫ్రేమ్ కలిగి ఉండొచ్చు. ఆపిల్ A19 ప్రో చిప్‌పై రన్ అవుతాయి. దీని ప్రారంభ ధర కూడా రూ.90 వేల నుంచి ఉండొచ్చని తెలుస్తోంది. మరీ ఈ విషయాలపై యాపిల్ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# యావత్ ప్రపంచానికి సరికొత్త సవాల్.. విశ్వ రహస్యాల అన్వేషణలో కీలక ఘట్టం



: వినీలాకాశంలోని అనంత నక్షత్రాల ఆవిర్భావం గురించి అన్వేషణ కొనసాగుతూనే ఉంది. అనంత విశ్వ రహస్యాలను అధ్యయనం చేయడమే అంతిమ లక్ష్యంగా ఆల్బర్ట్ ఐన్ స్టీన్, స్టీఫెన్ హాకింగ్ వంటి ఎంతోమంది శాస్త్రవేత్తలు తమ జీవితాల్నే త్యాగం చేశారు. తాజాగా అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా చేపట్టిన భారీప్రయోగం స్పియరెక్స్ టెలిస్కోప్ అబ్జర్వేటరీ మళ్లీ యావత్ ప్రపంచానికి ఓ సరికొత్త సవాల్ గా మారింది. ఎలాన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో కాలిఫోర్నియా నుంచి స్పియరెక్స్ టెలిస్కోప్ అబ్జర్వేటరీను నాలుగు ఉపగ్రహాలతో కలిపి నాసా విజయవంతంగా అంతరిక్షంలోకి పంపింది.

**488 మిలియన్ డాలర్ల వ్యయం**



అంతరిక్షపు పూర్తి చిత్ర పటంను మానవాళికి అందించే ప్రధాన లక్ష్యంతో ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ పనిచేస్తుంది. ఈ అబ్జర్వేటరీతో పాటు అంతరిక్షంలోకి వెళ్లిన నాలుగు ఉపగ్రహాలు సూర్యుని ఉపరితల వాతావరణాన్ని అధ్యయనం చేస్తాయి. 488 మిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ దాదాపు 500 కేజీ ల బరువు ఉంటుంది. కోన్ ఆకారంలో ఉండే ఈ అబ్జర్వేటరీ పరారుణ కిరణాల సాయంతో అందమైన అంతరిక్షాన్ని పరిశీలిస్తూ ఆరు నెలలకొకసారి తాను దర్శించిన ఖగోళ పటానికి సంబంధించిన 3డీ చిత్రాన్ని రూపొందిస్తుంది. ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ అందించే ఖగోళ సమాచారం విశ్లేషణలో జేమ్స్ వెబ్ టెలిస్కోప్, హబుల్ టెలిస్కోప్ లు కూడా సహాయకారిగా ఉండబోతున్నాయి. స్పియరెక్స్ అబ్జర్వేటరీ రెండు సంవత్సరాల పాటు అంతరిక్షంలో తన విధులను నిర్వర్తిస్తూ విశ్వానికి సంబంధించిన సమగ్ర ఖగోళ సమాచారంతో పాటు, బిగ్ బ్యాంగ్‌కు సంబంధించిన ఎన్నో రహస్యాల గుట్టును విప్పనుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిలోని పరారుణ డిటెక్టర్‌లను రక్షించడానికి -210 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద ఉంచారు. మానవ కండ్లు సైతం చూడలేని అదృశ్య రంగులను కూడా స్పియరెక్స్ పసిగడుతుంది. స్పియరెక్స్ అందించే అంతరిక్ష చిత్రపటం ద్వారా నక్షత్రాల, గ్రహాల అంతర్గత నిర్మాణంతో పాటు ముఖ్యంగా ఖగోళంలో నీటి వనరులు ఎక్కడైనా వున్నాయా అన్నది సూక్ష్మంగా అధ్యయనం చేయనున్నారు.

# తాజా ఆటోమొబైల్ అప్‌డేట్స్

**హ్యుందాయ్,హోండాకార్స్ వాహన ధరల పెంపు**

**ఏప్రిల్ నుంచి కొత్త ధరలు అమల్లోకి**

ముంబై: వాహన ధరల పెంపు కంపెనీల జాబితాల్లో హ్యుందాయ్ మోటార్ ఇండియా (హెచ్‌ఎంఐఎల్), హోండా కార్స్ చేరాయి. "పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు, ఇన్‌పుట్ వ్యయాలను కొంత భర్తీ చేయడానికి ధరలను సవరించాల్సి వస్తుంది. అందుకే వాహన ధరలను ఏప్రిల్ నుంచి 3% వరకు పెంచుతున్నాము" అని హెచ్‌ఎంఐఎల్ డైరెక్టర్, సీఓఓ తరుణ్ గార్గ్ తెలిపారు. అమేజ్, సిటీ, సిటీ ఈ:హెచ్‌ఈవీ, ఎలివేట్‌తో సహా వేరియంట్, మోడల్ బట్టి ధరల పరిధి మారుతుందని హోండా కార్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కునాల్ బెహ్ల్ తెలిపారు. మారుతీ సుజుకీ ఇండియా, కియా ఇండియా, టాటా మోటార్స్‌లు తమ వాహన ధరలు వచ్చే నెల నుంచి పెంచే యోచనలతో ఉన్నట్లు ఇప్పటికే తెలిపారు.

**టఫే వైస్‌చైర్మన్‌గా లక్ష్మీ వేణు**




న్యూఢిల్లీ: ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ (టఫే) వైస్ చైర్మన్‌గా లక్ష్మీ వేణు నియమితులయ్యారు. ఇప్పటికే ఆమె సంస్థ డైరెక్టరుగా వ్యవహరిస్తున్నారు. లక్ష్మీకి ట్రాక్టర్లు, ఆటో విడిభాగాల పరిశ్రమలో గణనీయంగా అనుభవం, వ్యాపార నిర్వహణ సామర్థ్యాలు ఉన్నట్లు సంస్థ చైర్మన్ మల్లికా శ్రీనివాసన్ తెలిపారు. వ్యూహాత్మక లక్ష్యాల సాధనలో టఫే, ఐషర్ ట్రాక్టర్స్ బృందాలతో కలిసి పని చేయనున్నట్లు లక్ష్మీ తెలిపారు. బిజినెస్ టుడే 'వ్యాపారంలో అత్యంత శక్తివంతమైన మహిళలు', ఎకనమిక్ టైమ్స్ 'యంగ్ లీడర్స్ - 40 అండర్ 40' జాబితాల్లో లక్ష్మీ చోటు దక్కించుకున్నారు. ఆమె సుందరం-క్లేటన్ ఎండీగా వ్యవహరిస్తున్నారు.

**ఉబెర్ టూవీలర్ రైడర్లకు మరింత భద్రత**

న్యూఢిల్లీ: టూ-వీలర్ డ్రైవర్లు, రైడర్లకు మరింత భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు రైడ్‌-షేరింగ్ సంస్థ ఉబెర్ వెల్లడించింది. ఇందులో భాగంగా ఢిల్లీలోని ఉబెర్ మోటో డ్రైవర్లకు సేఫ్టీ కిట్లను అందించింది. వీటిలో హెల్మెట్లు, సేఫ్టీ స్టిక్కర్లు మొదలైనవి ఉన్నాయి. ఉబెర్ మోటో యాప్‌లో హెల్మెట్లు ధరించాలంటూ ప్రయాణికులకు కూడా కోరే విధంగా ఫీచర్లు ఉంటాయని సంస్థ వివరించింది. ట్రాఫిక్‌లోను సులభంగా వెళ్లగలిగే వెసులుబాటు, సౌకర్యం, తక్కువ ఖర్చు వంటి అంశాలు బైక్ ట్యాక్సీలకు సానుకూలాంశాలుగా ఉంటున్నాయని పేర్కొంది.

# స్కామ్ మెసేజ్‌లకు చెక్! యూజర్లకు గూగుల్ సరికొత్త ఆప్షన్




ఫీచర్స్ : యూజర్ల కోసం గూగుల్ సరికొత్త ఫీచర్‌ను అనౌన్స్ చేసింది. ప్రపంచవ్యాప్తంగా సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆండ్రాయిడ్ యూజర్లు తన మెసేజింగ్ యాప్‌లో వాటిని బ్లాక్ చేసే సదుపాయాన్ని తీసుకొచ్చింది. దీంతో పాటు 'ఫైండ్ మై డివైజ్'యాప్ ద్వారా లొకేషన్ షేరింగ్, బ్రౌజర్‌లో ప్రైస్ ట్రాకింగ్ వంటి సదుపాయాలను కల్పించింది. SMS,MMS,RCS ల ద్వారా వచ్చే సందేశాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో గుర్తిస్తుంది. అలాగే వాట్సప్ మెసేజింగ్ యాప్ మాదిరిగానే గూగుల్ 'ఫైండ్ వై డివైజ్'అప్లికేషన్ సాయంతో లైవ్ లొకేషన్ షేర్ చేయవచ్చు. ఇది రియల్ టైమ్ మ్యాప్‌ను యాక్సెస్ చేసేందుకూ అనుమతిస్తుంది. ఈ క్రమంలో లొకేషన్ సమయం ఎంత యాక్సెస్ ఇవ్వాలనుకుంటున్నారో అనేది మీరే ఎంపిక చేసుకోవచ్చు. ప్రస్తుత కాలంలో చాలా మంది ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కోసారి వస్తువుల ప్రైస్ హిస్టరీ తెలుసుకొనేందుకు రకరకాల ఎక్స్ టెన్షన్‌ను బ్రౌజర్ కు యాడ్ చేసుకుంటారు. దాని సాయంతో ధరల్ని ట్రాక్ చేయడం, ప్రైస్ అలర్ట్ లను సెట్ చేసుకుంటూ ఉంటాం. ఇకపై ఏదైనా వస్తువును గూగుల్ క్రోమ్ ద్వారా వివరాలు తెలుసుకోవాలంటే అడ్రస్ బార్ లో ప్రైస్ ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయగానే ప్రైస్ హిస్టరీని మీరు చూడవచ్చు.

# సినిమా చిత్రం

## పొన్ మ్యాన్ టాక్ ఏంటి..?

ఈమధ్య మలయాళ యాక్టర్ కం డైరెక్టర్ బసిల్ జోసెఫ్ టైం చాలా బాగుందని అనిపిస్తుంది. అందుకే ఈమధ్య ఎక్కడ చూసినా సరే ఆయన కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఓటీటీల ద్వారా తన మలయాళ సినిమాలన్నీ కూడా తెలుగుతో పాటు ఇతర సౌత్ బాషల ఆడియన్స్ ని అలరిస్తున్నాయి. డైరెక్టర్ గా యాక్టర్ గా బసిల్ జోసెఫ్ సూపర్ క్రేజ్ తెచ్చుకున్నాడు . అతని విలక్షణత ఏ పాత్రకైనా సరిపోయే అతని ఫిజిక్ తో కొత్త కొత్త కథలు తెర మీదకు తెస్తున్నారు. అలాంటి పంథాలోనే వచ్చిన కొత్త సినిమా పొన్ మ్యాన్. ఇంతకీ ఈ పొన్ మ్యాన్ కథ ఏంటి అంటే.. పీపీ అజేశ్ (బసిల్ జోసెఫ్) ఒక జ్యువెలరీ సేల్స్ ఏజెంట్. ఎవరిదైనా పెళ్లి అంటే చాలు అలా అవసరం మేరకు నగలు ఇచ్చి వాటికి సరిపడా కట్న కానుకలు, చదివింపులు వస్తే వాటితో ఇచ్చిన నగలను జమ చేసుకుంటాడు. ముందే అగ్రిమెంట్ చేసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఐతే ఎప్పటిలానే స్టెఫీ (లిజోమోల్ జోసే) పెళ్లికి 25 సవర్ల బంగారు నగలు ఇచ్చిన అజేశ్ కి పెళ్లైన తర్వాత వచ్చిన కానుకలు లెక్కేస్తే ఇచ్చిన బంగారం విలువలో సగం మాత్రమే ఉంటాయి. ఐతే మిగిలిన డబ్బు బదులు నగలు ఇవ్వమని అడుగుతాడు కానీ ఇప్పుడు అప్పుడు అంటూ ఆ ఫ్యామిలీ నగలు తిరిగి ఇవ్వదు. ఈలోగా స్టెఫీ భర్త మరియానో (సాజిన్ గోపు)తో కాపుతానికి వెళ్తుంది. ఆ నగలను అజేశ్ ఎలా రాబట్టాడు.. ఆ టైం లో స్టెఫీ ఆమె భర్త మరియానో ఏం చేశారు అన్నది సినిమా కథ. సరదాగా అనుకున్న కథలనే తెర మీదకు తెస్తే ఎలా ఉంటుందో మలయాళ మేకర్స్ ని చూస్తే తెలుస్తుంది. ఇలా కూడా సినిమా తీస్తారా అని అనుకునే కథే ఇది. ఐతే దాన్ని రెండు గంటల సినిమాగా ప్రేక్షకుల ముందుకు తెచ్చారు. డైరెక్టర్ జోతిశ్ శంకర్ చేసిన అటెంప్ట్ బాగుంది. సినిమా కూడా అంతా ఆడియన్స్ ని ఎంగేజ్ చేస్తూ వెళ్లింది. అక్కడక్కడ కాస్త ల్యాగ్ అనే ఫీలింగ్ వస్తుంది తప్ప సినిమాను నడిపించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు.డంలో దర్శకుడు ఇప్పటికే తెలుగు ఆడియన్స్ కు బాగా దగ్గరైన బసిల్ జోసెఫ్ ఈ సినిమాతో మరోసారి తన మార్క్ నటనతో ఆకట్టుకున్నాడు. సినిమాలో నటించిన మిగతా వారంతా కూడా పరిధి మేరకు నటించి మెప్పించారు. సాంకేతికంగా కూడా సినిమా కథ కథనాలకు తగినట్టుగానే బెస్ట్ ఇచ్చారు. జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతున్న పొన్ మ్యాన్ సినిమా సగటు సినీ ప్రేక్షకుడు కోరుకునే ఫ్రెష్ నెస్ ఉంది. ఎంటర్టైన్మెంట్ కూడా ఉంది. ఐతే అక్కడక్కడ కాస్త అటు ఇటుగా ఉన్నా టైం పాస్ మూవీగా అనిపిస్తుంది.




## తెల్లని చీరలో అనసూయ అందం.. స్టన్నింగ్ లుక్స్!



టెలివిజన్ స్క్రీన్‌పై గ్లామర్ తో టాలెంట్‌తో స్పెషల్ క్రేజ్ అందుకున్న అనసూయ భరద్వాజ్ తాజాగా సోషల్ మీడియాను తన అందంతో షేక్ చేస్తోంది. యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించి, సిల్వర్ స్క్రీన్‌పై కూడా తనదైన ముద్ర వేసిన ఈ స్టార్ బ్యూటీ, ప్రతి అప్‌డేట్‌తో అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఫోటోషూట్ మరింత వైరల్‌గా మారింది. తెల్లని చీరలో ఆమె చూపిన హావభావాలు అద్భుతంగా ఉన్నాయని చెప్పాలి. ఈ ఫోటోల్లో అనసూయ సంప్రదాయ హొదాను మోడ్రన్ టచ్‌తో ప్రదర్శించింది. తెల్లని చీరకు మ్యాచింగ్ బ్లాక్ బ్లౌజ్ ధరించి, డిజైనర్ నగలతో తన లుక్‌ను ప్రత్యేకంగా మలుచుకుంది. కురులను వదులుగా ఒదిలిపెట్టి, స్టైలిష్ ఇయర్ రింగ్స్‌తో తన గ్లామర్‌ను ఇంకాస్త పెంచేసింది. హోలి ఫెస్టివల్ కాన్సెప్ట్‌తో షేర్ చేసిన ఈ ఫోటోలకు నెటిజన్లు విపరీతమైన రెస్పాన్స్ ఇస్తున్నారు. సాధారణంగా అనసూయ ఇలాంటి డిఫరెంట్ స్టైల్ షూట్స్‌కు ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రత్యేకించి ఆమె మోడర్న్ వేర్‌తో పాటు ట్రెడిషనల్ లుక్‌లో కూడా అద్భుతంగా మెరిసిపోతుంది. ఈ సారి స్పెషల్ డిజైన్‌తో ఉన్న చీరను ఎంచుకోవడం విశేషం. ఫ్యాషన్ ప్రపంచానికి సంబంధించిన తన ఆసక్తిని ఈ ఫోటోల్లో స్పష్టంగా చూపించింది. ఈ ఫోటోషూట్ అనసూయ స్టైల్ క్వీన్‌గా మారిపోయిందనే టాక్ తెచ్చిపెట్టింది. ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన ఈ ఫోటోలపై సెలబ్రిటీలతో పాటు ఫ్యాన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. సో బ్యూటీఫుల్ అంటూ కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అనసూయ ప్రత్యేకత. కేవలం యాంకర్‌గా మాత్రమే కాదు, నటిగా కూడా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. ప్రస్తుతం అనసూయ సినిమా ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. ఇటీవల ఆమె నటించిన 'పుష్ప 2'లో పాత్రకు మంచి రెస్పాన్స్ దక్కింది. అలాగే కొన్ని క్రేజీ వెబ్ సిరీస్‌ల లోనూ నట ిస్తున్నట్లు సమాచారం.

## కోర్టు టీమ్ ఆనందం మామూలుగా లేదుగా!





ఓ వైపు హీరోగా, మరోవైపు నిర్మాతగా నాని వరుస సక్సెస్‌లు అందుకుంటూ ఫుల్ జోష్ లో ఉన్నాడు. నేచురల్ స్టార్ నాని తన సొంత నిర్మాణ సంస్థ వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్ లో టాలెంట్ ఉన్న డైరెక్టర్లను ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తన బ్యానర్ నుంచి ప్రశాంత్ వర్మ, శైలేష్ కొలను లాంటి డైరెక్టర్లు ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఇప్పుడు తాజాగా నాని కోర్టు అనే సినిమా ద్వారా మరో టాలెంటెడ్ డైరెక్టర్ ను ఇండస్ట్రీకి పరిచయం చేశాడు. మార్చి 14న రిలీజైన కోర్టు సినిమాకు ఆడియన్స్ నుంచి మాత్రమే కాకుండా విమర్శకుల నుంచి కూడా మంచి ప్రశంసలొస్తున్నాయి. ఈ సినిమాలో ప్రియదర్శి, హర్ష్ రోషన్, శ్రీదేవి, సాయి కుమార్, శివాజీ, రోహిణి ముఖ్య పాత్రల్లో నటించారు. కోర్టు సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ ను సొంతం చేసుకున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ మొత్తం నవ్వుతూ ఫోటో దిగగా, ఆ ఫోటోను నాని తన ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేస్తూ, తమ సినిమాను ఆదరిస్తున్న ఆడియన్స్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ హ్యాపీ ఫేసెస్ కు రీజన్ గా నిలిచిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు అంటూ నాని ఫోటోలనుఫేసెస్ కు రీజన్ గా నిలిచిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు నాని ఫోటోలనుఫేసెస్ కు రీజన్ గా నిలిచిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదా అంటూ నాని ఫోటో పోస్ట్ చేస్తూ రాసుకొచ్చాడు.

ఈ ఫోటోలో నానితో పాటూ కోర్టు టీమ్ మొత్తం ఉంది. రామ్ జగదీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు బేబీ ఫేమ్ విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఇక నాని విషయానికొస్తే ప్రస్తుతం హిట్3తో పాటూ ది ప్యారడైజ్ సినిమాలతో నాని బిజీగా ఉన్నాడు. హిట్3 తర్వాత నాని మెగాస్టార్ చిరంజీవితో కూడా సినిమాను నిర్మించనున్న విషయం తెలిసిందే.

## అందాల సీతాకోక చిలుక

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా, ఫ్యామిలీతో ఎంత ఎక్కువ సమయం కేటాయిస్తున్నా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ మ్యాగజైన్‌లపై కవర్ ఫేజీల కోసం ఫోటో షూట్స్ ఇస్తూనే ఉంటుంది. తాజాగా బజార్ ఇండియా కోసం ఆలియా భట్ సీతాకొక చిలుక రూపంలో కనిపించింది. అందమైన సీతాకొక చిలుక మాదిరిగా ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది.

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. బజార్ ఇండియా సోషల్ మీడియా పేజీలో ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అయ్యాయి. ఆలియాను ఆమె అభిమానులతో పాటు ఎక్కువ శాతం మంది బ్రెయిన్ విత్ బ్యూటీ అంటూ ప్రశంసలు కురిపిస్తూ ఉంటారు. అందుకే ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో ఎప్పుడు వచ్చినా వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలతో వైరల్ అవుతోంది. విభిన్నమైన లుక్, సింపుల్ హెయిర్ స్టైల్‌తో




ఆలియా భట్ మతి పోగొట్టింది. ఆకట్టుకునే అందంతో పాటు, తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో స్టార్‌డం దక్కించుకున్న ప్రతిభ ఈమె సొంతం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ఈమె సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసిన వెంటనే వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. బాలీవుడ్ సినిమాల్లోనే కాకుండా సౌత్ సినీ ప్రేక్షకులకు కూడా ఈమె సుపరిచితురాలు అనే విషయం తెల్సిందే. టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఆర్ఆర్ఆర్ సినిమాలో హీరోయిన్‌గా ఈమె నటించింది. రామ్ చరణ్ కు జోడీగా నటించిన ఆ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఆ సినిమాలో ఆలియా పాత్ర ఇంకాస్త ఎక్కువ ఉంటే బాగుండేది అనేది కొందరి అభిప్రాయం. ఆ సినిమా తర్వాత టాలీవుడ్ నుంచి భారీ పారితోషికంతో పలు ఆఫర్లు వచ్చినా ఆలియా తిరస్కరించిందనే వార్తలు సోషల్ మీడియాతో పాటు, ఇండస్ట్రీ వర్గాల్లోనూ ప్రచారం జరిగాయి. ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్ సినిమాల్లోనూ నటిస్తున్న ఆలియా భట్ ఒక బిడ్డకు తల్లి అయిన ఏ మాత్రం అందం తగ్గకుండా అంతకు మించి అన్నట్లుగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందమైన ఆలియా భట్ ఫోటోలు ఎప్పటిలాగే సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఆలియా భట్ హాలీవుడ్‌లో బిజీ అవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న హీరోయిన్స్ జాబితాలో ఆలియా ముందు ఉంటుంది అనే విషయం తెల్సిందే. నటిగానే కాకుండా ఇలా కవర్ పేజీలపై తన అందంతో ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ సందడి చేస్తోంది.

## 'శుభం'తో సమంత కొత్త ప్రయాణం!




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత తన కెరీర్‌లో మరో కొత్త అడుగు వేసింది. నటిగా మాత్రమే కాకుండా నిర్మాతగానూ తన టాలెంట్‌ను అప్పుడప్పుడు పరీక్షించుకోవడానికి ఆమె ప్రయత్నం చేస్తోంది. గతంలో యూ టర్న్ లాంటి సినిమాలను నిర్మించిన విషయం తెలిసిందే. అయితే ఈసారి అమ్మడు 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' అనే న్యూ బ్యానర్ తో ఆమె స్వంత ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించింది. ఈ బ్యానర్‌పై "'శుభం' వచ్చినా చూడాల్సిందే" అనే సినిమా తెరకెక్కింది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇక సమంత ప్రొడక్షన్ టీమ్‌తో కలిసి 'శుభం' సినిమా విజయవంతంగా షూటింగ్ పూర్తయిన సందర్భంగా వారిని కలిశారు. సినిమా పోస్టర్‌లో పాతకాలం టీవీలలో కనిపించే క్యాస్టింగ్ స్టిల్స్ అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. అలాగే, ఆమె పూజలో పాల్గొంటున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫస్ట్ లుక్ విడుదల చేసిన తర్వాత సినిమా పై హైప్ పెరుగుతుండడం విశేషం. టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలతో నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్న సమంత, తన తొలి నిర్మాణ చిత్రాన్ని కూడా అదే కోణంలో ఎంచుకుంది. ఈ సినిమాకు వసంత్ మారిగంటి కథ అందించగా, సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహిస్తున్నారు.



కంటెంట్ బేస్డ్ కథలను ప్రోత్సహించే సమంత, మొదటి సినిమా నుంచే ఒక కొత్తదనం చ ూ ప ి ం చే ం ద ు క ు ప్రయత్నిస్తోంది. కామెడీ, థ్రిల్లర్ అంశాలతో వస్తున్న ఈ చిత్రం, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుందని ఫిల్మ్ వర్గాలు చెబుతున్నాయి. హర్షిత్ మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రావణి వంటి నటీనటులు ప్రధాన పాత్రల్లో నటించారు. సినిమాకు సంబంధించిన సాంకేతిక విభాగాల్లో



టెక్నీషియన్లు కూడా టాప్-నాచ్‌గా ఉన్నారు. మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రాఫర్‌గా, ధర్మేంద్ర కాకర్ల ఎడిటింగ్ బాధ్యతలు తీసుకున్నారు. రామ్ చరణ్ తేజ్ ప్రొడక్షన్ డిజైన్ చూసుకుంటున్నారు. ప్రొడక్షన్ టీమ్‌లో రాకేష్ గడ్డం, ఆర్యన్ న్ డిజైన్ చూసుకుంటున్నారు. ప్రొడక్షన్ టీమ్‌లో రాకేష్ గడ్డం, దగ్గుపాటి కీలక బాధ్యతలు చేపట్టారు. అన్ని పనులు పూర్తిచేసుకుని సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. సమంత ఈ ప్రాజెక్ట్ పై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' ద్వారా కొత్త కథలు, కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించడమే లక్ష్యంగా తీసుకున్నామని ఆమె అన్నారు. మరి రానున్న రోజుల్లో సమంత ఇంకెలాంటి సినిమాలను తెరపైకి తీసుకు వస్తారో చూడాలి.